


# ప్రజాప్రశ్న


తెలుగు దినపత్రిక




సంపుటి: 3 సంచిక: 222, పేజీలు - 09

శుక్రవారం, నవంబర్ 17, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati



# రాష్ట్ర ప్రజల దారెటు..?

## - హామీలు గట్టెక్కిస్తాయా? - పథకాలు పనిచేస్తాయా?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ శాసనసభ ఎన్నికలకు ఇక ఎంతో దూరం లేదు. గట్టిగా పక్షం రోజులు మాత్రమే సమయం ఉంది. అన్ని పార్టీలు జనాలను తమవైపునకు తిప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. మ్యానిఫేస్టోను విడుదల చేస్తున్నారు. ఇప్పటికే ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ పార్టీ ప్రకటించగా, బీఆర్ఎస్ తన మ్యానిఫేస్టోను విడుదల చేసింది. కాంగ్రెస్ నేడు మ్యానిఫేస్టోను విడుదల చేయనుంది. బీజేపీ కూడా కేంద్రమంత్రి అమిత్ షా కూడా ఆ పార్టీ మ్యానిఫేస్టోను విడుదల చేయనున్నారు.

### కాంగ్రెస్ హామీలతో

ఇలా జనంలోకి వెళ్లేందుకు అన్ని పార్టీలూ సిద్ధమవుతున్నాయి. ఉచిత హామీలు గ్యారంటీలు అన్ని వర్గాలను ఆకట్టుకునేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తుంది. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో పాటు నిరుద్యోగులకు భృతి, ఐదు వందలకే వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్, రైతులకు పెట్టుబడి సాయంతో పాటు కౌలు రైతులకు కూడా అందచేస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. ప్రధానంగా మహిళలు, యువతను ఆకట్టుకునే విధంగా కాంగ్రెస్ ప్రజల్లోకి వెళుతుంది.

### బీఆర్ఎస్ పథకాలతో

ఇక అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కూడా ఏమాత్రం తగ్గడం లేదు. పింఛనును రెండు వేల నుంచి ఐదు వేల రూపాయల వరకూ పెంచుకుంటూ వెళతామని పేర్కొంది. రైతు బంధు సాయాన్ని కూడా పెంచుతామిన తెలిపింది. 24 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్తును కొనసాగిస్తామని తెలిపింది. దీంతో పాటు తెల్ల రేషన్ కార్డులున్న వారందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తామని 6లో

## ఢిల్లీని మళ్లీ కమ్మేసిన కాలుష్యం

### - ఇప్పట్లో ఊరట ఉండదట



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఢిల్లీవాసులకు వర్షాలు కాస్త ఊరటనిచ్చాయి. ఊపిరి పీల్చుకునేందుకు వీలు దొరికింది. కానీ ఇంతలోనే మళ్లీ కాలుష్యం పెరుగుతోంది. క్రమక్రమంగా గాలి నాణ్యత దారుణంగా పడిపోతోంది. వారం రోజుల క్రితం పరిస్థితులు ఎలా ఉన్నాయో ఇప్పుడూ అలాగే ఉన్నాయి. గాలి నాణ్యత దారుణం నుంచి అతి దారుణం కేటగిరీకి చేరుకుంది. ఇప్పట్లో ఈ కాలుష్యం నుంచి ఊరట లభించేలా కనిపించడం లేదు. ముందు ముందు పరిస్థితులు మరింత దిగజారుతాయని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ లెక్కల ప్రకారం ఆనంద్ విహార్‌లో ఏక్యూఐ 430కి పడిపోయింది. ఆర్కే పురంలో 6లో

## కర్ణాటక నుంచి రాజ్యసభకు కోదండరాం.?

### - కాంగ్రెస్‌కు టీజేఎస్ మద్దతు వెనుక మతలబు ఇదేనా.



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో అన్ని స్థానాలకు పోటీ చేస్తామన్న తెలంగాణ జన సమితి పార్టీ ఆ తర్వాత కాంగ్రెస్ తో కలిసి పోటీ చేయాలని నిర్ణయించింది. ఆ తర్వాత హఠాత్తుగా పోటీ నుండి తప్పుకుని కాంగ్రెస్ కు మద్ధతు ఇస్తున్నట్లు ప్రకటించింది. ఈ ప్రకటన చేయడానికి ముందు కరీంనగర్ లో రాహుల్ గాంధీతో భేటీ అయిన తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరాం సమావేశం అయ్యారు. కాంగ్రెస్ కు మద్ధతు పలికేందుకు తీర్మానించుకున్నారు. ఈ క్రమంలో జరిగిన 6లో

## ఆరు గ్యారంటీలు కాదు అంతకు మించి

### - నేడే కాంగ్రెస్ మేనిఫెస్టో



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో విజయం సాధించాలని గట్టి పట్టుదలగా ఉంది. చాలా రోజుల కిందటే ఆరు గ్యారంటీల్ని ప్రకటించి 6లో

## దండుపాళ్యం బ్యాచ్‌తో జాగ్రత్త

### - పని చేసే ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలన్న కేటీఆర్

6లో



## రైతుబంధు కావాలో రాబంధు కావాలో తేల్చుకోండి

### - అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ కే ఓటెయ్యాలన్న కేసీఆర్



**ఆదిలాబాద్ (ప్రశ్న న్యూస్)** సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశంలోనే నెంబర్ 1 స్థానంలో నిలిచిందని సీఎం కేసీఆర్ అన్నారు. ఆదిలాబాద్ ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడారు. ఓ పాలసీ ప్రకారం పథకాలు అమలు చేస్తూ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో నెలకొన్న సమస్యలను ఒక్కొక్కటిగా అధిగమించి కచ్చితమైన విధానాలతో అన్ని రంగాల్లో విజయం సాధించామన్నారు. ప్రజాస్వామ్య పరిణతి వచ్చిన అనేక దేశాలు అభివృద్ధిలో దూసుకుపోతున్నాయని, ప్రస్తుతం భారతదేశంలో ఆ పరిణతి రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్, బీజేపీలను నమ్మితే నట్టేట మునిగినట్టేనని మండిపడ్డారు. ఎన్నికలు రాగానే ఆగం కావొద్దని, అభ్యర్థి చరిత్ర, ఆ పార్టీ చేసిన అభివృద్ధి అన్నీ చూసి పరిణతితో ఆలోచించి ఓటెయ్యాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.


### అన్ని రంగాల్లోనూ వృద్ధి

తెలంగాణ నేడు అన్ని 6లో

## రెగ్యులర్ బెయిల్‌పై ముగిసిన వాదనలు

### - హైకోర్టు కీలక నిర్ణయం

అమరావతి (ప్రశ్న న్యూస్) స్కిల్ డెలవప్‌మెంట్ ప్రాజెక్టు కేసు విషయంలో చంద్రబాబు రెగ్యులర్ బెయిల్ పిటిషన్ పై హైకోర్టులో వాదనలు పూర్తయ్యాయి. చంద్రబాబు తరపున సిద్దార్ధ లూథ్రా, సీఐడీ తరపున ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదనలు వనిపించారు. వాదనల తర్వాత తీర్పును రిజర్వు చేస్తున్నట్లుగా హైకోర్టు న్యాయమూర్తి ప్రకటించారు. అసలు తనపై నమోదు చేసిన కేసులన్నీ చట్ట వ్యతిరేకమని ఏసీబీ యాక్ట్ లోని చట్టం సెక్షన్ 17ఏ ప్రకారం గవర్నర్ అనుమతి తీసుకోవాల్సి ఉన్నా తీసుకోలేదని సుప్రీంకోర్టులో దాఖలు 6లో




## జగన్‌కు బహిరంగలేఖ

### - ఆ డబ్బు విడుదల చేయాలని డిమాండ్



అమరావతి (ప్రశ్న న్యూస్) విద్యాసంవత్సరం మొదలై నెలలు గడుస్తున్నా విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో వారి భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ విమర్శించారు. 6లో

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 2 లక్షల ఉద్యోగాల భర్తీ

### - మేడ్చల్ ఐటీ పార్కు ఏమైందని రేవంత్ రెడ్డి ఆగ్రహం



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో పేదలు బతికే పరిస్థితే లేదని, సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని ఆగమాగం చేశారని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మేడ్చల్ నియోజకవర్గం జవహర్ నగర్ లో నిర్వహించిన రోడ్ షోలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ నేతలు మేడ్చల్ కు తెస్తామన్న ఐటీ పార్కు ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. జవహర్ నగర్ ప్రజలకు సీఎం కేసీఆర్ ఇచ్చింది డంపింగ్ యార్డేనని ఎద్దేవా చేశారు. డంపింగ్ యార్డు విషయంలో కోర్టుకు వెళ్లి ఆదేశాలు తీసుకొచ్చినా తరలించలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పేదలను ఆదుకుంటామని, ఇచ్చిన హామీలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. 'మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతి నెలా రూ.2,500 అందిస్తాం. పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తాం.' అని వెల్లడించారు. 6లో

## వారు మసీదుకు వెళ్లి రాముడ్నే మొక్కుతారు

### - బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

సంగారెడ్డి (ప్రశ్న న్యూస్) ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో కేసీఆర్ తాగి పడుకుంటారని, అలాంటి కేసీఆర్ ను అల్లాతో పోలుస్తారా? అని బీజేపీ ఎంపీ బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ఒక పాస్ పోర్టు బ్రోకర్ అని తీవ్ర ఆరోపణలు చేశారు. అలాంటి వ్యక్తిని అల్లాతో పోలుస్తారా? అని ప్రశ్నించారు. మంత్రి కేటీఆర్ మాట్లాడిన మాట్లపై బండి సంజయ్ ఈ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాకపోతే నమాజ్ మైకులు బంద్ అయితాయని కేటీఆర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అన్నారు. దీనికి బండి సంజయ్ కౌంటర్ ఇచ్చారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరులో బండి సంజయ్ గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 6లో



# కారు గుర్తుకే ఓటేద్దాం బీఆర్ఎస్ పార్టీ నే గెలిపిద్దాం,

- శేరిలింగంపల్లి లో భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తాం
- ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే గా గాంధీని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటాం



**శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న)** మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరంగ పురం, దత్తసాయి కాలనీ,శ్రీ సత్యలక్ష్మి నగర్ కాలనీలలో బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ గెలుపు కొరకు బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు,కార్యకర్తలతో కలిసి మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మాట్లాడుతూ, శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీని ఈ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని శ్రీరంగ పురం, దత్తసాయి కాలనీ,శ్రీ సత్యలక్ష్మి నగర్ కాలనీలలో ప్రజలను కోరారు.మియాపూర్ డివిజన్ పరిదిలోని శ్రీరంగ పురం, దత్తసాయి కాలనీ, శ్రీ సత్యలక్ష్మి నగర్ కాలనీలలో గురువారం ఇంటింటి ప్రచారంలో ప్రజలనుంచి మంచి స్పందన ఉందని, మళ్లీ గాంధీ కే మా మద్దతు అంటూ ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి మంగళ హారతులు పడుతున్నారన్నారు.గత తొమ్మిదిన్నరేళ్లుగా శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ నిరంతరం సేవచేసిన నాయకుడన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలో సుమారు, రూ.100.కోట్లకు పైగా నిధులు వెచ్చించి డివిజన్ లోని అన్ని కాలనీలలో సౌకర్యవంతమైన రహదారులు,తాగు నీరు, డ్రైనేజీలు,వరద కాలువలు, పార్కులు వంటి ఎన్నో మౌలిక వసతులను కల్పించారని తద్వారా ప్రజలకు ఎంతో సౌలభ్యం లభించిందన్నారు. నిజాయితీగా ప్రజలకు సేవ చేసే సమర్థత కలిగిన నాయకుడని తెలిపారు.అభివృద్ధి, సంక్షేమం కోసం పాటుపడే గాంధీ కే, మరోమారు ఓటు వేసి గెలిపించి ఓటుతో హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు,శ్రేయభిలాషులు ,అభిమానులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ బంద్



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** అత్వెల్లి సబ్ స్టేషన్ నుండి విలువడే 33/11 కెవి విద్యుత్ సరఫరా విద్యుత్ తీగల క్రింద ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే పనిలో భాగంగా శుక్రవారం రోజు తేదీ 17.11.2023 నాడు ఉదయం 10.00 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు డబిల్ పూర్ గ్రామం లోని గృహాలకు,వ్యవసాయ మోటర్ పంపులకు,పరిశ్రమలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతున్నట్లు వినియోగదారులకు జరుగుతున్న అసౌకర్యానికి చింతిస్తున్నట్లుగా మేడ్చల్ రూరల్ విభాగం విద్యుత్ ఏఈ తెలిపారు

# సీఎం కార్యక్రమానికి తరలి వెళ్తున్న రామడుగు ప్రజలు



ధర్పల్లి(ప్రశ్నన్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలంలో సీఎం ప్రోగ్రాం కు తరలిన రామడుగు గ్రామస్తులు కల్లెడ నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న సీఎం కార్యక్రమానికి బస్సులలో కదిలిన జనాలకు అందుబాటులో ఉండి అందరికీ సేవలో ఉంటామని మూడోసారి కచ్చితంగా ప్రభుత్వం వస్తుంది కాబట్టి మేము ఇచ్చే పథకాలు ఎవ్వరు కూడా ఇవ్వలేరు ప్రజలందరూ మన సీఎం పరిపాలన నచ్చి ఊరు ఊరునా పార్టీలలో నుండి వెళ్లి మారి మన టీఆర్ఎస్లో చేరుతున్నారు రైతులకు ఎన్నో పథకాలు అంటే రైతులు చెప్పుకోలేనటువంటి పథకాలు కూడా అమలుపరుస్తూ రైతును అభివృద్ధి చేస్తూ రాజును చేస్తానన్నమాట రాజును చేసి చూయిస్తున్నాడు అప్పట్లో కరెంటు మూడు గంటలు వస్తుంద అని ఎదురు చూసేవారు ఇప్పుడు ఎప్పుడు పోతుందా అని ఎదురుచూస్తున్నారు అలాంటి కెసిఆర్ ను మనం అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని మూడోసారి తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలని సీఎం వస్తున్న సందర్భంగా సీఎంను చూడడానికి అందరూ స్వచ్ఛందంగా వస్తున్నారు అని ధర్పల్లి మండల వైస్ ఎంపీపీ కల్లెడ నవీన్ రెడ్డి అన్నారు

# ఘనంగా బిఆర్ఎస్ నాయకులు జెరిపెటి రామరాజు (బబ్లు) జన్మదిన వేడుకలు



శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న) శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జెరిపెటి రామరాజు (బబ్లు) జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన అభిమానులు ,శ్రేయోభిలాషులు, సన్నిహితులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మధ్య గురువారం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయకు పుష్ప గుచ్ఛం అందించి,శాలువతో సత్కరించారు.వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి రామరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కబీర్ కౌశల్,బచ్చలి శ్రీనివాస్, శ్రీధర్ గౌడ్,తిరుపతి,మోహన్ గౌడ్, చిన్నా, శివయాదవ్,అడ్డు, గోపాల్ గౌడ్, అవినాష్, సంతు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అభివృద్ధి చేశా ఆశీర్వదించండి -మరో అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తా

-ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళ హారతులతో అపూర్వ స్వాగతం పలికిన మహిళలు

-అడుగడుగునా జన నీరాజనం పూల వర్షం -మంచి పనులెన్నో చేసాం ఆశీర్వదించండి

-ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే గా గాంధీని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటాం బిఆర్ఎస్ శ్రేణులు





**శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న)** శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకాపూడి గాంధీని భారీ మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్ కి కానుకగా ఇస్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు,ముక్తకంఠంతో మద్దతు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మళ్ళీ బీఆర్ఎస్ పార్టీదే హ్యాట్రిక్ విజయం ఖాయమని, శేరిలింగంపల్లి నియోజకవర్గం లో భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తామన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ లోని శ్రీ హనుమాన్ దేవాలయంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆల్విన్ కాలనీ ఫేస్ 1, 2 తులసి నగర్,ధరణి నగర్, చక్రధర్ నగర్,వెంకట పాపయ్య నగర్,కాకతీయనగర్, పంచమి కాలనీ,ఎల్లమ్మబండ లో ఇంటింటి ప్రచారంలో భాగంగా ఎల్లమ్మ బండలో బీఆర్ఎస్ పార్టీ కార్యలయాన్ని ప్రారంభించారు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి,ప్రభుత్వ విప్, అరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, గాంధీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్,కేటీఆర్ ల సహకారంతో అభివృద్ధి, సంక్షేమం అనే నినాదంతో రూ.9 వేల కోట్ల నిధులతో శేరిలింగంపల్లి నియోజకవర్గంను ఎంతో అభివృద్ధి చేశామన్నారు. రాబోయే ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళు తున్నమని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ కి శ్రీరామ రక్ష అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ తొమ్మిదిన్నరరేళ్లలో చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నట్లు చెప్పారు. అత్యధిక భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని,ఈ విజయాన్ని కేసీఆర్ కు కానుకగా ఇస్తామని ప్రభుత్వ విప్ గాంధీ తెలిపారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి తోడ్పడే విధంగా మ్యానిఫెస్టోను రూపొందించడం జరిగిందన్నారు.సబ్బండ వర్గాల ప్రజలకు ఉపయోగంగాఉందని, రాబోయే ఎన్నికల్లో విజయం తథ్యమని సుస్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ వ్యాప్తంగా హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని, ప్రతిపక్షాల ఊహ కందని విధంగా మెజారిటీ స్థానాలను బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు. కేసీఆర్ పేదలు,రైతులు, మహిళల పక్షపాతి అని,ఈ మ్యానిఫెస్టో ప్రజలకు మరింతగా చేరువయ్యేలా ఉందని,సంక్షేమం, అభివృద్ధి సమాన ప్రాధాన్యత ఇవ్వడం జరిగినదన్నారు.కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా అని, అందరికి సన్న బియ్యం,అసరా పెన్షన్ల పెంపు,దివ్యాంగుల పెన్షన్ పెంపు,రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం మహిళలకు పెద్ద ఉపశమన్నారు.ఆరోగ్య శ్రీ గరిష్ట పరిమితి 15 లక్షల పెంపు చేయడం గొప్ప విషయం అని,లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,అర్హులైన పేద మహిళలదరికి ప్రతి నెల రూ.3 వేలు జీవన భృతిని అందించడం గొప్ప విషయమన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలిస్తే వచ్చే ఐదేండ్ల కాలంలో ప్రజల సంక్షేమం,అభివృద్ధికి ఏం చేయబోతున్నామని పూర్తి ప్రణాళికను వివరించారు. కేసీఆర్ బీమా పేరుతో కొత్త స్కీమ్ అమలు చేసి ప్రజలందరికీ రూ.5 లక్షల చొప్పున కేసీఆర్ బీమా,తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్నబియ్యం,ఆసరా పింఛన్ కు దశల వారీగా నెలకు రూ.5 వేలకు పెంపు వంటి పలు కీలక హామీలు ప్రకటించిన సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియచేసారు.దళిత బంధు, రైతు బంధు కొనసాగించడం, మైనార్టీల సంక్షేమానికి బడ్జెట్ పెంచడం,మైనార్టీలకు జూ.కాలేజీలను డిగ్రీ కాలేజీలుగా అప్ గ్రేడ్ చేయడం వంటి నిర్ణయాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడతాయని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. హైదరాబాద్ ను విశ్వనగరంగా తీర్చిదిద్దే క్రమంలో భాగంగా ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు పెంపొందించుటకు మౌలిక వసతుల కల్పనకై కెసిఆర్ గొప్ప ఆలోచనల మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఐటీ రంగంలో అతి పెద్ద భవనాలు, అత్యధిక ప్రజానీకం నివాసిస్తున్న ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు తీవ్రమైన పరిస్థితుల్లో సీఎం కేసిఆర్ దూర దృష్టితో మంత్రి కేటీఆర్ ప్రణాళికలతో శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల ట్రాఫిక్ సమస్యల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఎస్ఆర్డిపి ప్రాజెక్ట్ ద్వారా సాఫీగా ప్రయాణాలు సాగె విధంగా ముందుకు తీసుకువెళ్లాలనే ఉద్దేశ్యంతో ఎస్ఆర్డిపి ప్రాజెక్ట్ లో భాగంగా తొలి ఫలితం అయిన అయ్యప్ప సొసైటీ అండర్ పాస్ ప్రారంభించడం జరిగినదని తెలిపారు.ఎస్ఆర్డిపి లో భాగంగా 10 పనులకు గాను 9 పనులు పూర్తి అయ్యాయని, మరొకటి పురోగతిలో ఉందని వెల్లడించారు. ప్రత్యమ్నాయ రోడ్లు, ఫ్లైఓవర్లు, అండర్ బ్రిడ్జిలు కొత్త ప్రతిపాదనలతో బ్రహ్మాండంగా కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోకూడా అధికారులు చక్కటి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటూ ఎప్పటికప్పుడు సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకొని,ఎక్కడ పనులు ఆపకుండా ఎన్నో స్థల సేకరణ చేయాల్సి ఉన్నప్పటికీ కూడా ప్రజల సహకారం తీసుకోని అధికారులను సమన్వయ పర్చుకుంటూ ఇన్ని రోడ్లు అభివృద్ధి చేశామన్నారు. అంటే బహుశా 50 యేండ్ల చరిత్రలో ఇది మొట్టమొదటి సరిగా గొప్ప చరిత్ర అని చెప్పుకోవడానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి,మాకు చాలా గౌరవంగా ఉందని చెప్పడానికి ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయభిలాషులు,అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాప్రా సర్కిల్ పరిధిలో యథేచ్ఛగా అక్రమ షెడ్ల నిర్మాణం

- పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు
- మామూళ్లు ఇస్తే అక్రమ షెడ్ సక్రమం అవుతుందా.?
- కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి హద్దు లేదా.?
- కూల్చిన షెడ్డును లంచాలు ఇచ్చి తిరిగి నిర్మాణం





**నాచారం (ప్రశ్న న్యూస్)** ఎన్నికల డ్యూటీలో ఉన్నామంటూ మున్సిపల్ అధికారులు సిబ్బంది తమ రెగ్యులర్ డ్యూటీలను పక్కన పెట్టేశారు. అది పేరుకు మాత్రమే అదే డ్యూటీలలో లంచాలు వస్తుంటే మాత్రం ఎన్నికల డ్యూటీలో ఉన్నాము అంటూ తీసుకోకుండా ఉంటున్నారా.? అంటే అంత లేదు. లంచాలే పరమ అవధిగా కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది డ్యూటీ చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు విచ్చలవిడిగా జరుగుతున్న వాటిని అరికట్టడం లో కాప్రా సర్కిల్ ఏసిపి సెక్షన్ ఆఫీసర్ పూర్తిగా వైఫల్యం చెందారని స్థానికులు ఆరోపిస్తున్నారు. నాచారం డివిజన్ వైజయంతి ఎదురుగా భారీ అక్రమ షెడ్ నిర్మాణం చేపడుతున్నా టౌన్ ప్లానింగ్ విభాగం అధికారి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మల్లాపూర్ ప్రధాన రహదారి లో సంగీత మొబైల్స్ వద్ద సెల్లార్ తో కూడిన భారీ భవన అక్రమ నిర్మించడమే కాకుండా దాంట్లోనే బారి షెడ్డు ను నిర్మిస్తున్నారు. గతం లో ఇదే అక్రమ షెడ్డు అని టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చి వేశారు. కానీ అదే షెడ్డు ను లంచాలు తీసుకొని ఎన్నికల సమయంలో మళ్ళీ నిర్మిస్తున్నారని స్థానికులు ఆగ్రహ వ్యక్తం చేస్తున్నారు. నాడు అక్రమ అయిన షెడ్డు నేడు సక్రమం ఎలా అయిందన్న ప్రశ్నలు స్థానికులలో తలెత్తుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా భారీ అక్రమ నిర్మాణాలు చేపడుతున్న కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు, న్యాక్ ఇంజనీర్లకు కనపడడం లేదా అని స్థానికులు అధికారుల తీరుపై ఆగ్రహాం వ్యక్తం చేస్తున్నారు.అనుమతి లేకుండా చిన్న గృహ నిర్మాణం చేపట్టిన వాలిపోయే టౌన్ ప్లానింగ్ అధికారులు భారీ అక్రమ షెడ్డు నిర్మాణాలు కనిపించవా అని అధికారుల తీరుపై మండి పడుతున్నారు. న్యాక్ ఇంజనీర్ లకు, టౌన్ ప్లానింగ్ అధికారులకు ఈ భారీ షెడ్డు నిర్మాణాలు కనపడడం లేదా ఆని ప్రశ్నిస్తున్నారు. బడా బాబులు కు ఒక న్యాయం, పేద ప్రజలకు మరోక న్యాయమా అని నిలదీస్తున్నారు. కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు భారీగా లంచాలకు అలవాటు పడి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైన ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ స్పందించి సర్కిల్ పరిధిలోని అక్రమ నిర్మాణాలు, షెడ్డుల పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# రామడుగును మండలంచేస్తానని మరిచిపోయిన బాజిరెడ్డి

## కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూపతిరెడ్డి, ప్రచారం



ధర్పల్లి(ప్రశ్నన్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం రామడుగు(ప్రాజెక్ట్) గ్రామంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూపతిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్ రెడ్డితో, కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన అభివృద్ధి శూన్యమని, వారి జేబులు మాత్రమే నింపుకున్నరని అయన మండి పడ్డారు.రామడుగు గ్రామాన్ని మండలం చేస్తానని పదేళ్ల క్రితం హామీ ఇచ్చి ఇంత వరకు మండలం చేయలేదని,మండలం రామడుగు (ప్రాజెక్ట్) గ్రామాన్ని ప్రకటించామని చెప్పి,చిత్తు కాగితం లాంటి ఒక పేపర్ ను తయారు చేసి రామడుగు ప్రజల్ని మరొక సారి మోసం చేస్తున్నడనీ, రూరల్ ప్రాంతంలో ప్రతి మూడు ఎకరాలకు సాగునీరు ఇవ్వకుంటే మూడోసారి ఓట్లు అడగనని చెప్పిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు.బీ అర్ ఎస్ ప్రభుత్వాన్ని నమ్మవద్దనీ, రుణమాఫీ చేస్తామని చెప్పి పూర్తీ స్థాయిలో రుణ మాఫీ చెయ్యలేదని అయన విమర్శించారు. మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్రాజ్, జిల్లా నాయకుడు నరసయ్య, మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి, టి మహేందర్, కొత్తకొండ ఆనంద్, గ్రామ అధ్యక్షుడు, రవితేజ,ఉపాధ్యక్షుడు రాజన్న, కోతి నర్సరెడ్డి,లక్కం సుమన్, గాదరి రంజిత్,దుమల రవి, కృష్ణ, భూమారెడ్డి, కోతి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు

# ప్రజలతో... మమేకమవుదాం

**ఎమ్మిగనూరు** రానున్న ఎన్నికల్లో.. రాష్ట్రంలో జగన్ పాలనను మట్టి కరిపించి తెలుగుదేశం పార్టీ, జనసేనలు విజయ దుందుభి మ్రోగించడానికి ఇరు పార్టీలు సమన్వయంతో.. ప్రజల్లోకి వెళ్లి మమేకం కావాలని టిడిపి, జనసేన పార్టీల నేతలు పిలుపునిచ్చారు. మాజీ కేంద్రమంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి గారి×ఆదేశాల మేరకు గురు వారం టిడిపి నేతలు పరిచయం కార్యక్రమం ఏర్పాటు చేశారు. జనసేన పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇన్చార్జ్ శ్రీమతి రేఖా గౌడ్ టిడిపి నేతలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరు పార్టీల నేతలు పరస్పరంగా పరిచయం చేసుకున్నారు. రాజకీయాలపై, అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఇరు పార్టీలు పాల్గొని ఇంటింటా ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గ స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ఉమ్మడి మేనిఫెస్టోలో పొందుపరచి అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరించేలా ప్రజలకు భరోసానివ్వాలన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఒక్క ఛాన్స్ పేరుతో అధికారం కట్టి పెట్టినందుకు ప్రజలు పశ్చాతాపం పడుతున్నారన్నారు. టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు గారితోనే రాష్ట్రానికి భవిష్యత్తు అని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే కర్నూలు జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను పూర్తిచేసి జిల్లాను సస్యశ్యామలంగా మార్చి రైతులకు అంకితం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో... టిడిపి నేతలు ఆరవీటి సుధాకర్ శెట్టి, కదిరికోట ఆదెన్న, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జి.అల్తాఫ్, కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం టిడిపి కురువ సాధికారిక కమిటీ సభ్యులు అడ్వకేట్ కేటి మల్లికార్జున, మాజీ ఆత్మ చైర్మన్ కందనాతి శ్రీనివాసులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మాచాని శివకుమార్, తెలుగు మహిళా నాయకురాలు అగ్రహారం పార్వతమ్మ, గోకారమ్మ, టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు కె. యం.డి. అబ్దుల్ జబ్బర్, ఆఫ్గాన్ వలి భాష, ఎమ్మిగనూరు మండలం నాయకులు మాసుమాన్ దొడ్డి బోయ శ్రీనివాసులు, జనసేన పార్టీ చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి రవి ప్రకాష్, జనసేన పార్టీ గోనెగండ్ల మండలం నాయకులు గానిగ భాష, కాసిం సాహెబ్, విజయ్, జనసేన పార్టీ నందవరం మండలం నాయకులు ఇబ్రహీంపురం ఎల్లప్ప, జనసేన పార్టీ ఎమ్మిగనూరు పట్టణం నాయకులు షబ్బీర్, కరణం రవి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# పాపం అని ఓటు వేస్తే అదే రామగుండానికి శాపం అయింది

**- ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలి**
**- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్**

**రామగుండం :** ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం 15,16,17,18,19 డివిజన్లో రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాదయాత్ర చేస్తు ప్రజలను కలిసి చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన అవసరం ఉందని,మాయ మాటలతో మోసం చేసిన బీఆర్ఎస్ ను బొందపెట్టే సమయం మనకు వచ్చిందని తెలిపారు.రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో.. ఆధార్ కార్డు ఉంటే చాలు మహిళలకు బస్సులో ఉచితంగా ప్రయాణం, 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితంగా ఇస్తాం, దాంతోపాటు 10లక్షలు ఆరోగ్యశ్రీ కూడా ఇస్తామని అన్నారు. 500కే గ్యాస్ సిలిండర్, పెళ్లి అయిన మహిళలకు నెలకు 2500 రూపాయలు, రేషన్ షాప్ లో 9రకాల వస్తువులు ఇస్తాము.. రైతులకు 2లక్షల రూపాయల రుణ మాఫీ చేస్తామని అన్నారు.మగుండం ప్రాంతాన్ని సమస్యల గుండంగా చేసిన ఎమ్మెల్యేకు బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు. దోపిడి, గడిల పాలన చేస్తున్న బీఆర్ఎస్ ను గద్దె దించాలని అన్నారు.బూడిద దోపిడి, ఇసుక దోపిడి, భూముల దోపిడి, కొలువుల దోపిడి చేసిన ఎమ్మెల్యేకు బుద్ధి చెప్పాలని, డివిజన్లో రోడ్లు, డ్రైనేజీ, నీటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నరాని తెలిపారు. బీఆర్ఎస్ తెలంగాణ ప్రజలను బానిసలు చెయ్యాలని చూస్తున్నరని ఆయన విమర్శించారు .ఈ నెల 30వ తేదిన జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి తనకు అవకాశం ఇస్తే , రామగుండం ప్రాంతాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పోరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి సంక్షేమం జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యం...

**- విద్యా కమిటీ చైర్మన్ గుంత రఘు**

**తుగ్గలి** ఇంటింటికి సంక్షేమం జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమని విద్యా కమిటీ చైర్మన్ గుంత రఘు అన్నారు.గురువారం రోజున జొన్నగిరి గ్రామంలో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాల పాలన అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కు చెందుతుందని ఆయన తెలియజేశారు.గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో జోన్నగిరి గ్రామపంచాయతీ-1 కు 30,80,91,496 , జోన్నగిరి గ్రామపంచాయతీ -2 కు 17,62,15,634 రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా నిధులు మంజూరు చేసిందని ఆయన తెలియజేశారు. పార్టీలకతీతంగా ఎటువంటి భేదాభిప్రాయాలు లేకుండా సచివాలయ మరియు వాలంటీర్ల వ్యవస్థ నేరుగా సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని ఆయన తెలియజేశారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అందించే సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలంటే ప్రజలందరూ మరో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని ఎన్నుకోవాలని ఆయన తెలియజేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై మండల వైసీపీ నాయకులు ప్రజలకు అవగాహన కల్పించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే జగన్మోహన్ రెడ్డి తోనే అవుతుందని వారు సభాముఖంగా ప్రజలకు వివరించారు.అనంతరం గ్రామ వాలంటీర్లకు నాయకులు ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కిట్లను పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలోని బస్ స్టాండ్ పక్కన వైఎస్ఆర్సిపి పార్టీ జెండాను మండల వైసీపీ నాయకులు ఆవిష్కరించారు.అనంతరం గ్రామ వాలంటీర్లతో గ్రామ మరియు మండల నాయకులు గ్రామంలో పర్యటిస్తూ ముఖ్యమంత్రి చేసిన మంచి పనుల గురించి మరియు సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జిట్టా నాగేష్,మాజీ జడ్పీటీసీ జగన్నాథ్ రెడ్డి,వైకాపా జిల్లా సేవాదళ్ ప్రధాన కార్యదర్శి తుగ్గలి మోహన్ రెడ్డి,రాతన మోహన్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,రాంపల్లి నాగభూషణ్ రెడ్డి,వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ టిఎండి హుస్సేన్,మండల సచివాలయాల కన్వీనర్ హనుమంతు,కో-ఆప్షన్ మెంబర్ చాంద్ బాషా,సోమ శేఖర్ రెడ్డి,తేరప్ప,ఎఫ్.ఏ సుంకన్న, ఈఓఆర్డి తిరుపాల్,పంచాయితీ కార్యదర్శి గోపాల్,సచివాలయ సిబ్బంది,మండల వైసీపీ నాయకులు మరియు కార్యకర్తలు,సచివాలయ కన్వీనర్లు,గృహసారథులు,గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ కార్యాలయం ముందు సిపిఐ ధర్నా

**బద్వేలు** బద్వేల్ పట్టణ ప్రజల సమస్యల పరిష్కరించాలని వివిధ వార్డులలో నెలకొని ఉన్న సమస్యలను గతం వారం రోజులుగా సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో పరిశీలించి వచ్చిన సమస్యలపై మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ... అధికార పార్టీ ఎంతో ఆర్భాటంగా 130 కోట్ల నిధులు కేటాయించినట్లు అభివృద్ధి అంతా అద్భుతంగా జరిగేటట్లు ప్రకటనలు గుప్పించారే తప్ప చేసిందేమీ లేదన్నారు. బద్వేల్ పట్టణంలో దాదాపు 16 దళిత గిరిజన ప్రాంతాలు ఉన్నప్పటికీ కనీసం నడవడానికి రోడ్డు కూడా లేక అదేవిధంగా మనిషి చనిపోతే కూర్చోవడానికి స్మశానం కూడా ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డు శీలం వారి పల్లి రూపరాంపేట దళితవాడలో రోడ్డు స్మశాన సమస్య ఉందని భగత్ సింగ్ నగర్ ఏర్పడి పది సంవత్సరాల కాలం అవుతున్నప్పటికీ కనీసం మానవతా దృక్పథంతో కూడా మంచినీళ్ల రోడ్లు కరెంటు ఇవ్వకపోవడం చూస్తుంటే రానున్న ఎన్నికలలో మా కాలనీ ప్రజల ఓట్లు అవసరం లేదా అని ఆయన ప్రశ్నించారు రేపు ఏ ముఖం పెట్టుకుని పేదలు దళితుల వద్దకు వచ్చి ఓటు అడుగుతారని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా తక్షణము అక్కడ నూతన బోరు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు సుందరయ్య కాలనీ స్మశాన సమస్య రోడ్డు డ్రైనేజీ అధికంగా ఉందని 130కోట్ల నిధులు దోచుకుని దాచుకోవడానికి ఉపయోగించే తప్ప మరొకటి కాదని ఇప్పటికి సగం నిధులు కూడా ఖర్చు చేయకపోవడంతో పూర్తిస్థాయి రోడ్లు మౌలిక సౌకర్యాలు లేవన్నారు. ఎన్నికలు రాబోతున్న తరుణంలో వచ్చిన డబ్బులు ఖర్చు అవుతుందో లేదో తెలియని అయోమయ పరిస్థితిలో ప్రజలు ఉన్నారని ఒకవైపు లక్షల రూపాయలు రాబడుతున్నప్పటికీ కనీసం ఆడుకోవడానికి ఒక చిల్డ్రన్ పార్కు గాని వాకింగ్ ట్రాక్ లేదన్నారు. ప్రధానంగా మున్సిపాలిటీ పాలకవర్గం కమిషనర్ దళిత గిరిజన వాడలు తిరగాలని అప్పుడే నిజంగా సమస్యలు అర్థమవుతాయని పది రోజుల కాలంలో ఈ సమస్యను పరిష్కారం చేయకపోతే మళ్లీ మున్సిపల్ కార్యాలయం ముట్టడి చేస్తామని ఆయన హెచ్చరించారు.

# ఓటు హక్కు వినియోగం నైతిక బాధ్యత

**- జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా**

**జగిత్యాల** ఓటు హక్కు వినియోగం నైతిక బాధ్యతగా భావించి ప్రతీ ఒక్కరు ఓటు వేయాలని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. గురువారం రోజున ఐడీవోసీ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, నామినేషన్ వేసిన అభ్యర్థులకు ఎన్నికల పరిశీలకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతీ ఒక ఓటరు విధిగా ఓటు వేయాలని, నైతిక బాధ్యతను గుర్తుంచు కోవాలని అన్నారు. ఎన్నికల ప్రచారం కోసం అవసరమైన మైక్, వాహనం వినియోగాలకు అనుమతుల కొరకు సువిధ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఇతర ప్రచార పత్రాలు, ఫ్లెక్సీ లు, పోస్టర్లు, ఆడియో,వీడియో, ఎల్ఈడీ వాహనాలకు అవసరమైన అనుమతులకు నిర్ణీత ప్రోఫార్మా లలో ఎం.సి.ఎం.సి. నకు దరఖాస్తు చేసుకోవాలనీ తెలిపారు. ఎన్నికల సిబ్బంది మాడల్ కోడ్ ను ప్రభుత్వ యంత్రాంగం పకడ్బందీగా అమలు పరుస్తున్నారనీ తెలిపారు. జిల్లాలో సి విజిల్ యాప్ ను 30 వేల మంది డౌన్ లోడ్ చేసుకున్నారని, ప్రతీ అభ్యర్థి డౌన్ లోడ్ చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు నామినేషన్ వేసినప్పటి నుండి ఖర్చులను నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. అభ్యర్థులకు హ్యాండ్ బుక్, ఖర్చులకు సంబంధించిన బుక్కులు ఇవ్వడం జరుగుతుందని, వ్యయాలకు సంబంధించిన రికార్డ్ లను మూడు సార్లు తనిఖీ చేయడం జరుగు తుందన్నారు. ఫిర్యాదులు చేయదలిస్తే 1950, టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేయ వచ్చని అన్నారు. 80 ఏళ్లకు పైబడిన వయో వృద్దులు, 40 శాతం కన్నా ఎక్కువ ఉన్న దివ్యంగులకు హోమ్ ఒటింగ్ కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈవీఎం కమిషనింగ్ , మాక్ పోలింగ్ సమయంలలో రాజకీయ పార్టీల ప్రతినిధులు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకూడదని అన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలని వివరించారు. పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల లోపు ప్రచార కార్యక్రమాలు నిర్వహించ కూడదని, గుంపులు గుంపులు గా ఉండకూడదని తెలిపారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు అభ్యర్థి క్రిమినల్ కేసులకు సంబంధించిన వివరాలు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ల్లో నిర్ణీత గడువులోగా మూడు సార్లు ప్రచురించాలని అన్నారు. ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకునే సమయంలో ఎపిక్ కార్డుతో పాటు 12 రకాల ఫోటో గుర్తింపు కార్డుల లో ఏదైనా ఒక కార్డు వెంట తీసుకొని వెళ్ళాలని తెలిపారు. నేటి నుండి ఓటరు ఇన్ఫర్మేషన్ స్లీప్ లు, ఓటరు గైడ్ లను బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కోరుట్ల నియోజక వర్గం సాధారణ పరిశీలకులు రాజీవ్ రంజన్ మీనా, జగిత్యాల, ధర్మపురి నియోజక వర్గాల సాధారణ పరిశీలకులు హెచ్. బసవ రాజేంద్ర, కోరుట్ల రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ ఎస్.రాజేశ్వర్, వివిధ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు, నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ మోహన్‌ను తిరిగి సీఎంగా గెలిపించుకోవాలి

**మదనపల్లె** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా గెలుపించు కోవాలని ఎమ్మెల్యే నవాజ్ భాషా పిలుపునిచ్చారు. నేడు మదనపల్లె రూరల్ మండలం అంకిశెట్టిపల్లి పంచాయతీ సచివాలయం వద్ద మళ్ళీ జగన్మోహన్ రెడ్డినే ముఖ్యమంత్రిగా ఎందుకు గెలిపించాలి అన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి డిష్ రమణ, సర్పంచులు శరత్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటరమణ, డైరెక్టర్ తట్టిశ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు తాలుకా పోలీసు స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ జి. కృష్ణకాంత్



బి.తాండ్రపాడు సమీపంలోని కర్నూలు తాలుకా పోలీసు స్టేషన్ గురువారం కర్నూలు జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఆకస్మిక తనిఖీ చేశారు.పోలీసు స్టేషన్ లోని రికార్డులను పరిశీలించారు. గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణ పై ఆరా తీశారు. రౌడీ షీటర్స్, చెడు ప్రవర్తన గల వారికి బాగా కౌన్సిలింగ్ చేయాలన్నారు.పెండింగ్ కేసుల దర్యాప్తు ను త్వరగా పూర్తి చేయాలన్నారు. క్రైమ్ రేట్ ను తగ్గించేందుకు బాగా పని చేయాలని సిబ్బందికి సూచించారు.సిబ్బంది యోగా క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తగిన సూచనలు, సలహాలు చేశారు.ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలన్నారు. డ్రైవింగ్ లైసెన్సులు , వాహనాల ధృవ పత్రాలు, ఇన్సూరెన్సులు కలిగి ఉండాలన్నారు. పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఎక్సైజ్ కేసులలో సీజ్ చేసిన వాహనాలను త్వరగా డిస్పోజ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా ఎస్పీ వెంట కర్నూలు తాలుకా పోలీసుస్టేషన్ సిఐ శ్రీరామ్, డిసిఆర్ బి సిఐ గుణశేఖర్ బాబు, ఎస్సైలు సమీర్ భాషా, రామయ్య ఉన్నారు.

# కామ్రేడ్ల నినాదాలతో హోరెత్తిన విజయవాడ

**విజయవాడ** బెజవాడ కామ్రేడ్ నినాదాలతో హోరెత్తింది.పాలనకుల నిరంకుస వైఖరికి పట్టుత ప్పిపోతున్న ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం ప్రభుత్వాల దురాగతాలకు బలైపోతున్న ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరడమే లక్ష్యంతో విజయవాడలో సిపిఎం పార్టీ తలపెట్టిన ప్రజారక్షణ భేరి బహిరంగ సభకు భారీగా నాయకులు కార్యకర్తలు తరలిరావడంతో విజయవాడ కిక్కిరిసిపోయిం ది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలతో ప్రజలెదుర్కొంటున్న సమస్యలపై పోరాడటం ద్వారానే వారికి న్యాయం జరుగుతుందంటూ ఉద్యమ స్ఫూర్తిని నాయకులు రగిల్చారు. కేంద్రంలో బిజెపి తీరువల్ల మహిళలకు న్యాయం జరగడం అనేది మిధ్యగా మారిందని, వారి హక్కు లను పూర్తిగా హరించి వేస్తున్నారని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.పుణ్యవతి అన్నారు. చట్టస భల్లో మహిళలకు హక్కులు కల్పించకుండా ఎన్నికల్లో లబ్ధి కోసం మోసం చేస్తున్నారని అన్నారు. రాజకీయానికి అర్థం ఓట్లు, సీట్లు అని చెప్పే వారికి సిపిఎం భారీ ప్రదర్శన ఒక హెచ్చరిక అన్నారు. ఈ సందర్భంగా 'ఒక్కరోజైనా, ఒక్కనాడైనా కమ్యూనిస్టుగా బతుకు నేస్తమా' అనే పాటపాడి కార్యకర్త లను ఉత్సాహ పరిచారు. ప్రజలకు అనుకూలంగా ఉండే మీడియాను చూసినా, వామపక్ష భావాలను చూసినా బిజెపికి వెన్నులో వణుకుపుడుతుందుని, న్యూస్ క్లిక్‌పై దాడి అందులో భాగమేనని ఆగ్ర హం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న తీరుతో రాష్ట్రంలో ఎవరూ ప్రశాంతంగా బతకడం లేదని, కష్టాలు, ఇబ్బందులు, ఉపాధి లేమితో కుటుంబాలు గడవడమే ఇబ్బందిగా మారిందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఏ.గఫూర్ అన్నారు. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలను పట్టించుకోని అసమర్థ పాలన చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరువు, పనులు లేక వేలమంది ప్రజలు వలసలు పోతుంటే వారికి ఉపాధి కల్పించాల్సిన సిఎం, వ్యవసాయశాఖ మంత్రి ఇంతవరకు ఉపాధి హామీ పనుల కల్పనపై దృష్టి పెట్టలేదని తెలిపారు. వర్షపాతం ఆధారంగా కరువును నిర్ధారించే పనికిమాలిన పాలకులు నేడు రాష్ట్రంలో ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్మికులకు జీతాలు లేవని, కేంద్రం ఇచ్చిన నిధులనూ స్థానిక సంస్థలకు ఇవ్వకుండా రాష్ట్రం వాడేసుకుందని తెలిపారు.

స్కీము కార్మికులకు తెలంగాణ కంటే ఎక్కువ వేతనాలు ఇస్తామని నాలుగున్నరేళ్లు గడుస్తున్నా ఇంతవరకు పెంచలేదని విమర్శించారు. ప్రధాని మోడీ పంచాయతీ కార్మికుల కాళ్లు కడిగారని, ఒక్కరికీ న్యాయం చేయలేదని అన్నారు.ఆప్కాస్ పేరుతో మున్సిపల్ కార్మికులకు అన్యాయం చేస్తున్నారని, విఆర్ఎలు, విఆర్ఒలు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది ఒక్కరికీ న్యాయం జరగలేదని తెలిపారు. రాష్ట్రంలో ముదనష్టపు పాలన సాగుతోందని, పరిశ్రమలు లేవని, ప్రాజెక్టులు పూర్తిచేయడం లేదని, రాజధాని అంశమే లేకుండా చేస్తున్నారని సిపిఎం సీనియర్ నాయకులు పి.మధు అన్నారు.బిజెపికి అంటకాగుతున్న వైసిపి, టిడిపి, జనసేన ప్రజల బాధలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. కరువు ప్రాంత ప్రజలను ఆదుకునేందుకు ఇంతవరకు ఎటువంటి చర్యలూ తీసుకోలేదని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో ప్రజల హక్కులను కాలరాస్తూ అక్కడి భూములను అదానీ, అంబానీలకు కట్టబెడుతున్నారని ఆగ్రహించారు. ఉపాధి లేదని, దేశంలో ఇప్పటి వరకు ఐదు లక్షల పరిశ్రమలు మూతపడ్డాయని, కార్మికులకు పనిలేకుండా పోయిందని అన్నారు. రాష్ట్రంలో మోడీని ప్రశ్నించాల్సిన చంద్రబాబు జైలు నుండి విడుదల సమయంలో బిజెపికి అభినందనలు చెబుతున్నారని, ఇదెంతవరకు న్యాయమని ప్రశ్నించారు. ద్రోహం చేస్తున్న బిజెపిని వెనకేసుకొస్తున్న చంద్రబాబు తీరు సరికాదన్నారు.

# జగనన్న విద్య దీవెనకు జాయింట్ అకౌంట్ విధానాన్ని రద్దు చేయాలి

**- విద్య దీవెనకు ఇన్ని షరతులు పెట్టడం దుర్మార్గం**
**- ఆర్ ఏ వి ఎఫ్**




**ఎమ్మిగనూరు** రాయలసీమ అభ్యుదయ విద్యార్థి ఫెడరేషన్( ఆర్ఏవిఎఫ్) ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఎమ్మార్వో ఆంజనేయులుకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఖాజా కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం గొప్పల కోసం జగనన్న విద్య దీవెనకు జాయింట్ అకౌంట్ విధానాన్ని తీసుకువచ్చి విద్యార్థులను అటు తల్లిదండ్రులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు రాయలసీమలో ముఖ్యంగా కరువు ప్రాంతాలలో తల్లిదండ్రులు వలస వెళ్లారని ఇప్పుడు జాయింట్ అకౌంట్ కోసం హైదరాబాదు బెంగళూరు గుంటూరు చెన్నై నగరాల నుంచి వచ్చి జాయింట్ అకౌంట్ చేసుకోవాలంటే రవాణా ఖర్చులో ఎక్కువ అవుతాయని మరియు బ్యాంకులలో జాయింట్ అకౌంట్ చేయాలంటే బ్యాంకు అధికారులు లేనిపోని షరతులు విధిస్తూ 2వేల నుంచి 5 వేల వరకు డిపాజిట్ చేయాలని కలాకండిగా చెప్తున్నారు అలాగే జాయింట్ అకౌంట్ లో డబ్బులు డ్రా చేయాలన్న ఇద్దరూ ఉండాలి ఈ విధానం వలన అటు విద్యార్థులు ఇటు కాలేజీ యాజమాన్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మరియు ఈ జాయింట్ అకౌంట్ విధానానికి ఎటువంటి గూగుల్ పే కానీ ఫోన్ పే కానీ ఉండరాదని షరతులు పెట్టి వేధించడం సరికాదని హెచ్చరించారు ఇకనైనా ప్రభుత్వం అధికారులు స్పందించి జాయింట్ అకౌంట్ విధానాన్ని రద్దు చేయకపోతే విద్యార్థులతో కలసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్ సోమన్న వీరేంద్ర అబ్దుల్లా రఘు మరియు డిగ్రీ విద్యార్థులు పాల్గొన్నారు

# పల్లెకు పోదాం కార్యక్రమంలో నందికొట్కూరు శాసనసభ్యులు తోగూర్ ఆర్డర్



**పాములపాడు** పాములపాడు మండలం, ఇస్కాల గ్రామంలో జరిగిన మా నమ్మకం నువ్వే జగనన్నపల్లెకు పోదాం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గౌరవ శాసనసభ్యులు తొగురు ఆర్థర్ ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మౌలాలి, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ రామ సుబ్బయ్య మండల వైస్ ఎంపీపీ బండ్లమూరి. వెంకటేశ్వర్లు మండల కో ఆప్టేడ్ నెంబర్ ముర్తుజ అలీ వైసీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు గ్రంధి. పీరయ్య వైసీపీ నాయకులు మాలిక్ భాషా నాగి రెడ్డి పాణ్యం నాగి రెడ్డి అంబయ్య సత్యాలు మండల నాయకులు ముడియాల. వెంకట రమణారెడ్డి మద్దూరు గ్రామ ఎంపీటీసీ నంద్యాల బషీర్ అహమ్మద్ చెలిమిల్ల గ్రామ సర్పంచ్ కోట్ల చంద్రా రెడ్డి వైసీపీ నాయకులు నెమలి. రమణ రెడ్డి, శెట్టి శివలింగం, రాములమ్మ, షేక్ షావలి, చాంద్ బాషా, తిరుపతయ్య, మద్దూరు. రామలింగేశ్వర రెడ్డి, మండల తహశీల్దార్ రత్న రాధిక మండల అభివృద్ధి అధికారి గోపి కృష్ణ , డిటి పఠాన్ ఈ ఓ ఆర్ డి శ్రీనివాస నాయుడు సంభందిత ప్రభుత్వ అధికారులు, ఇతర వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# నేలపర్తిపాడులో కులగణన ప్రారంభం

**కోనసీమ** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గం లో రామచంద్రపురం మండలం నేలపర్తిపాడు గ్రామంలో పైలట్ ప్రాజెక్టు క్రింద సమగ్ర కుల గణన కార్యక్రమం ప్రారంభమైంది. కుల గణన ప్రారంభ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస గోపా లకృష్ణ ముఖ్య అతిధిగా పాల్గోన్నారు. ముందుగా స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళలతో కలసి సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిచారు.ఈ సంద ర్భంగా రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాసగోపాలకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమం త్రి వైఎస్ జగన్మోహనరెడ్డి హాయాంలో చేపడుతున్న సమగ్ర కులగణన కార్య క్రమం ఒక ఛారిత్రాత్మక ఘట్టంగా నిలిచిపోతుందని అన్నారు.

# విజయమే లక్ష్యంగా పనిచేయాలి

**కాకినాడ** టీడీపీ-జనసేనలకు చెందిన పార్టీల నాయకులు చేసిన ప్రసంగం ఆయా పార్టీలకు చెందిన విజయమే లక్ష్యంగా చేసుకొని కలిసి పనిచేయాలని కాకినాడ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గంనకు చెందిన టీడీపీ -జనసేన నేతలు స్పష్టం చేశారు. టీడీపీ- జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం కాకినాడ నగరంలోని బోట్ క్లబ్ ఎదురుగా ఉన్న కృషి భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా అక్కడ టీడీపీ-జనసేనలకు చెందిన పార్టీల నాయకులు చేసిన ప్రసంగం ఆయా పార్టీలకు చెందిన కార్యకర్తల్లో ఉత్తేజాన్ని ఇచ్చాయి. కలిసి పనిజేయాలని అందరూ ఏకగ్రీవంగా చెప్పడంతో వారు ఆనందానికి అంతులేకుండా పోయింది. ఈ సమావేశం జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, జనసేన కాకినాడ రూరల్ ఇన్చార్జ్ పంతం నానాజీల అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంను టీడీపీ కాకినాడ రూరల్ అబ్జర్వర్ కుడుపూడి సత్తిబాబు పర్యవేక్షించారు. ఈ సమావేశంలో ఇరు పార్టీలకు చెందిన నాయకులు మాట్లాడుతూ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఈ ఆరాచక వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించటమే లక్షంగా ఇరు పార్టీలకు చెందిన టీడీపీ నాయకులు, జనసైనికులు ప్రసంగించారు. తమ అధి నాయకులు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయమే శిరోధార్యంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అలాగే ఉమ్మడి మేనిఫెస్టోను గ్రామ స్థాయి నుంచి ప్రతి ఒక్క ఓటరికి చేర్చి తమ లక్ష్యాన్ని వారికి తెలియజేయాలని సూచించారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ తరపున కరెడ్ల గోవిందు, కదలి ఈశ్వరి, పోలసపల్లి సరోజ, తాటికాయల బుజ్జి, నూకల నారాయణరావు, కుంపట్ల గోపాల్, టీడీపీ తరపున పిల్లి అనంతలక్ష్మి, వాసిరెడ్డి ఏసుదాసు, పేరాబత్తుల రాజశేఖర్, పెంకే శ్రీనివాస్ బాబా, నులుకుర్తి వెంకటేశ్వరరావు, చప్పిడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

**మదనపల్లె** ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పని సరిగా శిరస్త్రానము, పెద్ద వాహనాలు నడిపే వారు సీటు బెల్టు ధరించాలని మదనపల్లె ట్రాఫిక్ సిఐ క్రిష్ణయ్య సూచించారు. నేడు మదనపల్లె శ్రీ చైతన్య టెక్నో పాఠశాల విద్యార్థులు హెల్మెట్ ఆవశ్యకత, ట్రాఫిక్ నిబంధనల పై నిర్వహించిన ప్రదర్శనను సీఐ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని, అప్పుడే రోడ్డు ప్రమాదాలు జరగవని అన్నారు. వాహనాన్ని ఒక సారి మీ కుటుంబాన్ని మనసులోకి తెచ్చుకుని స్టార్ట్ చేయాలని హితవు పలికారు.

## గోల్నాక లోకాలేరు వెంకటేష్‌కు

# మహిళల గొప్ప ఆదరణ



**హైదరాబాద్ :** మా మద్దతు నీకే..గెలుపు నీదే అన్నా" అంటూ అంబర్పేట బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేష్ ను గోల్నాక డివిజన్ అడబిడ్డలు దీవించారు. గురువారం ఆయన డివిజన్లో విస్తృత స్థాయిలో ప్రచారం చేయగా, ఏ గల్లీ కి వెళ్లిన తిలకం దిద్ది ఆశీర్వాదాలు అందించారు. సీఎం కేసీఆర్ ఆడబిడ్డల సంక్షేమానికి ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నారని ఈసారి మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి రుణం తీర్చుకుంటామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీమతి దూసరి లావణ్య పార్టీ నాయకులు, మహిళా నేతలు మరియు కార్యకర్తలతో కలిసి గోల్నాక డివిజన్ లోని శాంతి నగర్ లో ఎన్నికల ప్రచార పాదయాత్ర నిర్వహించారు. ఇందులో స్థానిక ప్రజలు, ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని ముందుకి నడిపించారు. తెలంగాణ పురోగతికి కేసీఆర్ గారిని గెలిపించాలని, అలాగే బీఆర్ఎస్ కు ఓటు వేసి అంబర్ పేటలో సంక్షేమాభివృద్ధి కొనసాగించాలని కాలేరు ప్రజలను కోరారు. కారు గుర్తుకు ఓటు వేసి అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్న కాలేరు గారినే గెలిపిస్తామని శాంతి నగర్ ప్రజలు ప్రకటించారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చిరు వ్యాపారులకు తైబజార్ రద్దు చేస్తాం

**- కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు హామీ**




**కోరుట్ల** కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే కోరుట్ల, మెట్ పల్లి మున్సిపాలిటీల పరిధిలోని చిరు వ్యాపారస్తులకు అండగా నిలిచి,తై బజార్ రద్దు చేస్తామని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు హామీ ఇచ్చారు.. గురువారం పట్టణంలోని స్టార్ ఫంక్షన్ హాల్ లో పట్టణ చిరు వ్యాపార సంఘం అధ్యక్షులు షాహిద్ మహమ్మద్ షేక్ అధ్యక్షుతన చిరు వ్యాపారస్తుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు..ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు హాజరై ఆయన మాట్లాడుతూ కోరుట్ల, మెట్ పల్లి రెండు మున్సిపాలిటీల పరిధిలో చిరు వ్యాపారస్తులను ఇబ్బందులకు గురిచేస్తూ తైబజార్ పేరున అధిక డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే వెంటనే ఈ తైబజార్ విధానం రద్దు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.. కోరుట్లలో గతంలో జువ్వాడి రత్నాకర్ రావు చేసిన అభివృద్ధి తప్ప ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు 10 సంవత్సరాలలో ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టాలన్నారు.కేవలం తన కుటుంబ అభివృద్ధి కోసం తన కొడుకు ఎమ్మెల్యే టికెట్ ఇప్పించుకోవడం కోసమే తన పదవి కాలం అంతా గడిపారన్నారు.. తనకు ఒకసారి అవకాశం ఇవ్వాలని అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తామన్నారు.. చేతి గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా అభ్యర్థించారు.. అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో వెనక్కి తీసుకెళ్లాడని గతంలో జువ్వాడి రత్నాకర్ రావు మంత్రిగా పనిచేసిన కాలంలో కోరుట్ల నియోజకవర్గం లో నిర్మించినన్ని ఇండ్లు తెలంగాణలోని ఏ నియోజకవర్గంలో కూడా నిర్మించలేదన్నారు. ఆ సమయంలో కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధిలో ప్రథమ స్థానంలో నిలిచిందని, కానీ నేడు 119 నియోజకవర్గాల్లో కోరుట్ల చిట్టా చివరి స్థానంలో ఉందన్నారు.. నియోజకవర్గ అభివృద్ధిలో చివరి స్థానానికి చేరుకోవడానికి కారకులు ప్రస్తుత ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు అసమార్థతనే కారణమన్నారు.. ఈ కార్యక్రమంలో పట్టణ చిరు వ్యాపార సంఘం అధ్యక్షులు షాహిద్ మహమ్మద్ షేక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, ఉపాధ్యక్షులు నయీమ్, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, చిరు వ్యాపారస్తులు, తదితరులు పాల్గొన్నారు

## కల్వకుర్తిలో ఘనంగా జర్నలిస్టు డే..

**- ప్రభుత్వ హాస్పిటల్ లో గర్భిణీ లకు రోగులకు పండ్లు పంపిణీ..**

కల్వకుర్తి ప్రింట్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం జర్నలిస్టు డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి జర్నలిస్టులు పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కేకు కోసి సంబురాలు చేసుకున్నారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరిండెంట్ డాక్టర్ శివరాం తో కలిసి జర్నలిస్టులు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కల్వకుర్తి ప్రింట్ మీడియా అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు అశోక్, అధ్యక్షులు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి బాలయ్య, ఉపాధ్యక్షులు రామ్ చందర్ , కార్యదర్శి ఫయాజ్, కోశాధికారి నరేష్ గౌడ్, అసోసియేషన్ సభ్యులు పరమేష్, హబీబ్, విష్ణు, వెంకటేష్, మధు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన పథకానికి విరాళం

**శ్రీశైలం** శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ పథకానికి వెంకటేశ్వర రెడ్డి, కర్నూలు జిల్లా వారు రూ. 1,00,116/-లను విరాళాన్ని అందజేశారు. ఈ విరాళాన్ని ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఐ.ఎన్.వి. మోహన్‌కు అందజేయడం జరిగింది. అనంతరం దాతలకు స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలు లడ్డూ ప్రసాదాలు జ్ఞాపిక ను అందజేయడం జరిగింది.

## మోడీని ఎదుర్కొనే సత్తా నాకే వుంది

**విశాఖపట్నం** నేను విశాఖ ఎంపిగా ఎన్నికైతే, అనేక ప్రయోజనాలు ఉంటాయని అన్ని పార్టీలు భావించడం సంతోషం. విశాఖ లోక్ సభ సభ్యులు ఉన్న ఎం వి వీ సత్యనారాయణ మళ్లీ ఎంపిగా పోటీ చేయనని మొదట సపోర్ట్ ఇవ్వడం సంతోషమని ప్రజా శాంతి పార్టీ అధినేత కే ఏ పాల్ అన్నారు. టీడీపీ అభ్యర్థి భరత్ కూడా పాల్ విశాఖ ఎంపి అయితే బాగుంటుందని తన అనుచరులకు చెప్తున్నాడు. జే డీ లక్ష్మి నారాయణ నన్ను విశాఖ అభ్యర్థిగా గెలిపించడానికి తన కోసం ప్రచారం చేస్తానని హామీ ఇచ్చారు. బీజేపీ అభ్యర్థిగా ఊహించుకుంటున్న జీ వీ ఎల్ కు అసలు పోటీ చేస్తాడో? లేదో? ఆయనకే తెలీదు. బీజేపీ స్పెషల్ స్టేటస్ ఇవ్వలేదు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ, రైల్వే జోన్ ఏ హామీ నెరవేర్చని బీజేపీ కి ఎవడు ఓట్లేస్తారు? బీ సీ లను పక్కన పెట్టి జీ వీ ఎల్ లాంటి బ్రాహ్మణుడిని బీజేపీ ఎలా ప్రోత్సహిస్తుంది? జీ వీ ఎల్ తక్షణమే విశాఖ నుంచి వెళ్లి పోవాలి. పార్లమెంట్ లో మోడీని ఎదుర్కనే సత్తా నాకు తప్ప ఎవ్వరికీ లేదని వ్యాఖ్యానించారు. విశాఖ వాసులు సహృదయంతో అర్థం చేసుకుని పార్లమెంట్ సభ్యుడిగా గెలిపించండని అన్నారు.

# డబ్బులు తరలిస్తూ దొరికిపోయిన వివేక సిబ్బంది







**మేడ్చల్** చెన్నూరు కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వివేక్ సంస్థలకు చెందిన ఉద్యోగులు డబ్బు సంచులు తరలిస్తూ పోలీసులకు దొరికిపోయారు. ఎన్నికల్లో ప్రజలకు పంచడానికి చెన్నూరుకు 50 లక్ష రూపాయలను తరలిస్తూ.. ఉప్పల్ పోలీసులకు అడ్డంగా దొరికిపోయారు. వివరాలు తెలియాల్సి వుంది.

## అన్ని వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ లక్ష్యం

**- కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించండి**

**- బీఆర్ ఎస్ జిల్లా నాయకులు కే టీ తిరుపతయ్య**

**నాగర్ కర్నూల్** అన్ని వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ లక్ష్యం అని బీఆర్ ఎస్ జిల్లా నాయకులు కే టీ తిరుపతయ్య అన్నారు. గురువారం అచ్చంపేట నియోజక వర్గంలోనీ లింగాల మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామం లో బీ ఆర్ ఎస్ పార్టీ ప్రచారం ముమ్మరంగా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గువ్వల బాలరాజు కి కారు గుర్తు కు ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్, ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆధ్వర్యం లో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని అన్నారు. గ్రామాలలో సి సి రోడ్ లు, డ్రైనేజీ లు, రహదారులు, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి త్రాగు నీరు, వృదులకు వితంతువులకు, వంటరి మహిళలకూ పెన్షన్ 2016, దివంగులకు 4016 లు, దళిత బందు, యాదవులకు గొర్రెల పంపిణి. మిషన్ కాకతీయ ద్వారా చెరువు కుంటల అభివృద్ధి.18 స, నిండిన మహిళలకూ కళ్యాణ లక్ష్మి, శదిబుబారక్, మరియూ రెసిడెన్షియల్ పాఠశాలలు.రైతులలకు రైతు బంధు ద్వార ఏకారకు రెండు సార్లు 10 వేల రూ?యలు,రైతు బీమా పథకం అమలు చేసి 5 లక్షల భీమా సౌకర్యం అధిస్తున్న పార్టీ బీ ఆర్ ఎస్ అని గుర్తుచేశారు. .అచ్చంపేట నియోజక వర్గం లో గ్రామాలలో అభివృద్ధి పనులు చేసినా ఘనత ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అని కొనియాడారు. అనంతరం ఇంటి ఇంటి ప్రచారం చేపట్టారు. బీ ఆర్ ఎస్ మేనిఫెస్టో కరపత్రాలను ఇంటి ఇంటి కి ఓటర్లుకు అవగాహణ కల్పించారు. ప్రచారంలో జిల్లా నాయకులు కే టీ తిరుపతయ్య బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రానోజీ ,పార్టీ నాయకులు నరసింహ గౌడ్,అప్పయ్య పల్లి బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు పర్వతాలు,కంప హరీష్, అంబి సందీప్, బీ ఆర్ ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ యం అశోక్ రెడ్డి ,కే టీ రాజు, బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్కెట్‌లో పొంగులేటి ప్రచారం

**ఖమ్మం** దొరల పరిపాలనకు దోపిడీ పరిపాలనకు ఇందిరమ్మ రాజ్యానికి జరుగుతున్న పోరాటం ఈ పోరాటం. ఈ పోరాటంలో దోపిడీ పరిపాలన కావాలా ఇందిరమ్మ రాజ్యం కావాలా మీరు ఒకసారి ఆలోచించుకోండి. ప్రతి ఒక్కరి గుండెల్లో ఇప్పటికీ ఇందిరమ్మనే ఉంది అని పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఖమ్మం నగరంలోని హోల్ సేల్ కూరగాయ మార్కెట్లో ప్రచారం నిరచించిన పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి గుమ్మడి కాయతో దిష్టి తీసి అడుగడుగునా పూలు చల్లుతూ స్వాగతం పలికిన మార్కెట్ వ్యాపారులు. స్థానిక అధికార పార్టీ అభ్యర్థి నోరు తెరిస్తే అబద్ధాలే.. ఖమ్మం లో అభివృద్ధి మొత్తం నేనే చేశాను అని చెప్పుకుంటున్నారు ఇంకా నయం నాగార్జున సాగర్ కాలువ కూడా నేనే తీశాను అని చెప్పుకోలేదు అంటూ పువ్వాడ పై ఘాటు వ్యాఖ్యలు పొంగులేటి చేసారు. రెండు సార్లు అధికారం లో ఉన్న కల్వకుంట్ల కుటుంబం అరా కొరా డబుల్ బెడ్ రూం లు ఇచ్చి మేము డబుల్ బెడ్ రూం లు ఇచ్చాం అని చెప్పుకుంటున్నారు. ఏ ఒక్క నిరుద్యోగికి కూడా ఉద్యోగాలు రాలేదు కానీ కల్వకుంట్ల కుటుంబానికి ఆరు ఉద్యోగాలు వచ్చయంటూ కేసీఆర్ పై విరుచుకు పడ్డారు.

## ట్రిబుల్ ఐటీలో కొండ చిలువ కలకలం

**కడప** ఇడుపులపాయ ట్రిబుల్ ఐటీ లోని బాయ్స్ హాస్టల్ 2 లో భారీ కొండచిలువ కలకలం రేపింది. మంచం కింద దాక్కొని ఉన్న కొండచిలువలను విద్యార్థులు గుర్తించారు. వెంటనే ట్రిబుల్ ఐటీ అధికారులకు సమాచారం తెలిపారు. ట్రిబుల్ ఐటీ అధికారుల సమాచారంతో ఘటనా స్థలం వద్దకు వేంపల్లి ఫారెస్ట్ అధికారులు చేరుకున్నారు. గోన సంచిలో కొండచిలువను బంధించి ఫారెస్ట్ జీప్ లో తీసుకుపోయి ఫారెస్ట్ లో వదిలేసారు. ఘటనతో విద్యార్థులు భయాందోళనలో పడ్డారు.

## మంచిరెడ్డికి నిరసన సెగ

**రంగారెడ్డి** ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ అభ్యర్థి మంచి రెడ్డి కిషన్ రెడ్డికి నిరసన సెగ తగిలింది. అయనను మాప్రాంతానికి .ప్రచారానికి రావొద్దంటు కురుమిద్ద ఫార్మా దగ్గర రైతులు అడ్డుకున్నారు. అయనను అడ్డుకున్నందుకు పోలీసులు రైతులను అరెస్టు చేశారు

## మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లో శుక్రవారం పోలింగ్

**న్యూఢిల్లీ** మధ్యప్రదేశ్లోని మొత్తం 230 అసెంబ్లీ నియోజకవర్గాలకు, ఛత్తీస్గఢ్లో రెండో దశలో 70 నియోజకవర్గాలకు నవంబర్ 17న పోలింగ్ జరగనుంది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. నక్సల్స్ ప్రభావిత అసెంబ్లీ నియోజకవర్గాల్లో మాత్రమే మధ్యాహ్నం 3 గంటల వరకు ఓటింగ్ జరగనుంది. డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. మధ్యప్రదేశ్ లో ఎన్నిక ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ 15 సభల్లో పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శివ్ రాజ్ చౌహాన్ 160 సభల్లో ప్రసంగించారు.

## ఐటి సోదాలుకు సంబంధం లేదు

**నల్లగొండ** మిర్యాలగూడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కరరావు, గురువారం మిర్యాలగూడలో జరిగిన ఐటీ సోదాలపై స్పందించారు. గురువారం అయన మిర్యాలగూడ మండలం, అన్నపురెడ్డిగూడెం లోఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎక్కడో వ్యాపారస్తుల మీద రైడ్ జరిగితే నాకేం సంబంధమని ప్రశ్నించారు. నా బంధువులపైన గాని, నా కుమారుల ఇంట్లో ఐటి సోదాలు జరగట్లేదు. నాపైన ఐటీ సోదాలు జరిగితే.. నేనెందుకు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తాను ? నాకు పవర్ ప్లాంట్ లు ఉన్నాయన్నది అపోహ మాత్రమే. నాపైన ఐటీ సోదాలు

## తెదేపా జనసేన నేతలను

# హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు

**విజయవాడ రూరల్ :** గొల్లపూడిలో మాజీ మంత్రి దేవినేని ఉమా నివాసం వద్దకు భవానీపురం పోలీసులు తెల్లవారు జామునే చేరుకున్నారు.కొండపల్లిలో జనసేన నాయకులు మైలవరం నియోజకవర్గ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ)ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు.తుమ్మలపాలెం జనసేన ఎంపీటీసీ సభ్యుడు పోలిశెట్టి తేజ ను కూడా హౌస్ అరెస్ట్ చేశారు. వైసీపీ నేతల అక్రమాలను ఉమ్మడిగా ఎండగట్టే క్రమంలో ఈ రోజు తెదేపా - జనససేన నేతలు ఇబ్రహీంపట్నం బూడిద చెరువు క్షేత్రస్థాయి సందర్శనకు పిలుపు ఇచ్చిన నేపథ్యంలో పోలీసులు ముందస్తు హౌస్ అరెస్టులు చేసారు. ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, మంత్రి జోగి రమేష్ ల బూడిద దోపిడీని ఎండగడతామన్న ఇరుపార్టీల నేతలు ప్రకటించిన విషయం తెలిసిందే.

## బూడిదను దోచుకుంటున్న మంత్రి జోగి, ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్

**ఎన్టీఆర్ జిల్లా** ఇబ్రహీంపట్నంలో బూడిద అక్రమ రవాణా పై బూడిద చెరువు వద్ద నిరసన తెలిపేందుకు జనసేనతో కలిసి వెళ్లాలనుకున్న మాజీ మంత్రి దేవినేని ఉమ ను పోలీసులు అడ్డుకున్నారు. మమ్మల్ని నిరసన తెలుపకుండా అడ్డుకునే హక్కు మీకు ఎవరిచ్చారు అంటూ పోలీసులను అయన ప్రశ్నించారు. ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, మంత్రి జోగి రమేష్ ల బూడిద దోపిడీని ఎండగడతామన్న భయంతో పోలీసులతో అడ్డుకుంటున్నారు.బూడిద అక్రమ రవాణాను ఆపాలి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలి అంటూ నినాదాలు చేస్తూ కార్యకర్తలతో కలిసి తన నివాసం వద్ద నుంచి ర్యాలీగా బయలుదేరారు. ఉమ మాట్లాడుతూ బూడిద అక్రమ రవాణా తో మంత్రి జోగి రమేష్ ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్ గుండెకాయ నాసిరకం బొగ్గు సరఫరాతో అటువంటి థర్మల్ పవర్ స్టేషన్ మూతపడే పరిస్థితికి తీసుకొచ్చారు. జగన్మోహన్ రెడ్డి సరఫరా చేసే బొగ్గులో 20 నుంచి 30% రాళ్లు ఇసుక నాసిరకం బొగ్గు. గతంలో యాజమాన్యం ప్రొక్లైన్ తో లోడింగ్ ఫ్రీగా ఉండేది.వైసిపి నాయకులు మాఫియా ఫ్రీ లోడింగ్ కు పెట్టాల్సిన జెసిబి ప్రొక్లైన్లు పెట్టకుండా వీళ్ళ సొంత మిషన్లు పెట్టుకుని రోజుకు కోటి సంపాదిస్తున్నారని ఆరోపించారు.దీంట్లో తాడేపల్లి కొంపకు ఎన్ని కోట్లు వెళుతున్నాయి కోట్ల రూపాయల బూడిద దోపిడీలో వసంత కృష్ణ ప్రసాద్, మంత్రి జోగి రమేష్ భాగస్వాములు. 53 నెలల్లో ఎన్ని కోట్లు తిన్నారు తింటే తిన్నారు మా ఆరోగ్యాలు మా ప్రాణాలతో ఆడుకుంటున్నారు. ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ పోసాని కోటేశ్వరావు అడ్డం పెట్టుకొని ఎంత దోచుకుంటున్నాడని అన్నారు.షాబాద్ జక్కంపూడి కొండలు కొట్టేశారు పోలవరం మట్టిని మింగేసారు. బూడిద మాఫియాను అరెస్టు చేయాలి. వచ్చే ఎన్నికల్లో వైసీపీ నేతలకు పశు వుల వ్యాక్సిన్ చేయడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని అన్నారు.

## ఓట్లు చీలకూడదు

**విజయవాడ** ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి పథం వైపు నడిపించడానికి తెలుగుదేశం జనసేన పొత్తు చారిత్రాత్మక అవసరమని గుడివాడ లో సమన్వయ కమిటీ సమావేశంలో రావి. వెంకటేశ్వరరావు, బూరగడ్డ శ్రీకాంత్ తెలియజేశారు.ఓట్లు చీలకూడదు అనే నినాదంతో బాబు, పవన్ తీసుకున్న నిర్ణయన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, గ్రామస్థాయి వరకు కార్యకర్తలు అందరూ కలిసి పనిచేయాలని, ఓట్లు బదిలీ ప్రక్రియ సాఫీగా సాగే వరకు, జనసైనికులు తెలుగుదేశం కార్యకర్తలు విశ్రమించకూడదని పేర్కొన్నారు.45 ఏళ్ల రాజకీయ అనుభవం కలిగిన చంద్రబాబుని తప్పుడు కేసులు పెట్టి వేధించడం దారుణమన్నారు.4సార్లు ఎమ్మెల్యే గా గెలిచిన కొడాలి నాని నియోజకవర్గంను అభివృద్ధి చేసింది ఏమిలేదని,ఇది గుర్తించిన ప్రజలు ఈసారి కొడాలి నానిని తప్పక ఇంటికి పంపిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా,జనసేన ముఖ్య నాయకులు,మండల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర,జిల్లా కమిటీ సభ్యులు పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## బి.కొత్తకోటలో వ్యక్తి అనుమానాస్పద మృతి



**అన్నమయ్య :** బి.కొత్తకోటలో వ్యక్తి అనుమానాస్పద మృతి చెందాడు. మృతుడు బి.కొత్తకోట కు చెందిన కే.బాలకృష్ణ(37)గా గుర్తించారు. మంగళవారం సాయంత్రం ఇంటి నుంచి వెళ్లిపోయిన బాలకృష్ణ గురువారం ఉదయం బి.కొత్తకోట సమీపంలోని ఏటి వద్ద శవంగా తేలాడు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు. విగతజీవిగా పడి ఉన్న బాలకృష్ణను చూసి కుటుంబసభ్యులు కన్నీటి పర్యంతమైయారు.ఘటనా స్థలానికి చేరుకున్న బి.కొత్తకోట పోలీసులు మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## పట్టా ఒకరిది ఆక్రమించి ఏదేచ్ఛగా ఇంటి నిర్మాణం

**- కరెంటు మీటరుకు ఎన్వోసీ ఎలా ఇచ్చారో ?**

**- ఎన్ఓసికి భారీగా ముడుపులు**

**- అక్రమ నిర్మాణంపై కన్నెత్తి చూడని బద్వేలు రెవెన్యూ**

**- ఆర్డీవో గారు స్పందించాలి**

**బద్వేలు** బద్వేల్ పట్టణం సిద్ధవటం ప్రధాన రోడ్డులోని మహమ్మద్ కాలనీలో గతంలో రెవిన్యూ అధికారులు ఒక మహిళకు ఇంటి పట్టా ఇచ్చారు ఈ కాలనీలో గత కొద్ది రోజులుగా నకిలీ ఇంటి పట్టాలురాజ్యమేలుతున్నాయి అందులో భాగంగా ఆ మహిళకు ఇచ్చిన మూడు సెంట్లు ఇంటి స్థలం ఆక్రమించి గత కొద్ది రోజులుగా ఇంటి నిర్మాణం చేస్తున్నారు మహమ్మద్ కాలనీ ఇప్పుడు చిన్న పట్టణంగాతయారైంది భారీ భవంతులు నిర్మించారు ఒకప్పుడు మూడు సెంట్లు ఇంటి స్థలం పదివేల రూపాయలకు మించి ఉండేది కాదు ఇప్పుడు అదే స్థలం లక్షల రూపాయలు పలుకుతుంది దీంతో భూములకబ్జాదారులు చేస్తున్న వ్యాపారాలు కూడా మూసివేసి నకిలీ ఇంటి పట్టాలు తయారు చేస్తున్నారు మహమ్మద్ కాలనీ బద్వేలు గోపవరం మండలాల రెవెన్యూ పరిధిలో ఉంది. అందులో భాగంగా బద్వేల్మండలం చిన్నంపల్లి రెవెన్యూ పొలం సర్వే నెంబర్ 1581 లో ప్లాట్ నెంబర్ 284 మూడు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చారు కానీ సర్వే చేయకపోవడంతో హక్కుదారునికి ఆర్థిక పరిస్థితి బాగా లేక ఇంటి నిర్మాణంచేయలేదు దీన్ని ఆసరాగా తీసుకున్న కబ్జాదారులు ఆ స్థలంలో నకిలీ ఇంటి పట్టా సృష్టించి ఇంటి నిర్మాణం చేపట్టారు ఇంత జరుగుతున్న బద్వేలు రెవెన్యూ అధికారులు స్పందించలేదు మరో విశేషమేమంటేబద్వేలు రెవెన్యూ అధికారులు నకిలీ ఇంటి పట్టాను అడ్డుపెట్టుకొని కరెంటు మీటర్ కు ఎన్ఓసి ఇచ్చారు ఎన్ఓసి ఇచ్చినందుకు పెద్ద మొత్తంలో ముడుపులు అందినట్లు విశ్వసనీయ సమాచారం గతంలోఇంటి పట్టా పొందిన హక్కుదారులు ఇప్పటికే బద్వేలు ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు విషయంలో ఆర్డిఓ యుద్ధ ప్రాతిపదికపై చర్యలు చేపట్టనున్నారు మమ్మద్ కాలనీలో చాలాకాలంగా నకిలీ ఇంటి పట్టాల రాజ్యంఉంది దారి కూడా ఆక్రమించి నిర్మాణాలు చేశారు ఇది కూడా అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం.

## తమిళనాడు సరిహద్దుల్లో

# చిరుత మృతి

**చిత్తూరు** తమిళనాడు సరిహద్దుల్లో మృతి చెందిన చిరుతపులి కళేబరాన్ని ఆంధ్ర సరిహద్దుల్లోకి తమిళనాడు అటవీ అధికారులు పడేసారు. ఘటనా స్థలం తెలియక దాన్ని పలమనేరుకు ఆంధ్ర అటవీ సిబ్బంది తరలించారు. రాత్రి చిరుతపులి ఘటన స్థలంలో మృతి చెంది ఉండగా ఒక వాహనదారుడు వీడియో తీసాడు. వీడియో సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో సరిహద్దు వివాదం చెలరేగింది. దీంతో చిరుత పులి కళేబరాన్ని సరిహద్దులకు ఆంధ్ర అటవీ అధికారులు తీసుకెళ్లారు. సరిహద్దు వివాదం తేలక ఇరు రాష్ట్రాల్లో అటవీశాఖఅధికారులు తర్జనబర్జన పడుతున్నారు. చిత్తూరు డిఎఫ్ఓ చైతన్యకుమార్ ఘటన స్థలానికి చేరుకుని చిరుత పులి మృతి చెందిన తమిళనాడు సరిహద్దుల్లోని గుర్తించారు. అక్కడ చిరుత పులి సంచరించిన పాదముద్రికం గుర్తించారు. తమిళనాడు డి.ఎఫ్ తో మాట్లాడి అక్కడి సిబ్బంది తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చిరుత పులి జాతీయ మృగంగా గుర్తించి దానిని పలమనేరు అటవీ సిబ్బంది పోస్టుమార్టం అనంతరం ఖననం చేశారు.

# రాష్ట్ర ప్రజల దారెటు.?

తెలిపింది. తెల్ల రేషన్ కార్డు దారులకు గ్యాస్ సిలిండర్ ను నాలుగు వందలకే ఇస్తామని చెప్పింది. ఇంకా ఎన్నో వరాలు ప్రకటించింది. గత పదేళ్లుగా తమ ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే కొత్త పథకాలను ప్రకటించి మరోసారి గెలిపించాలని కోరుతుంది.

### బీజేపీ కూడా అదే బాటలో

భారతీయ జనతా పార్టీ కూడా మ్యానిఫేస్టోలో ప్రజలను ఆకట్టుకునేలా రూపొందించినట్లు తెలిసింది. ఇప్పటికే బీసీ ముఖ్యమంత్రిని ప్రకటిస్తామని వెల్లడించింది. మాదిగ రిజర్వేషన్లకు ఎ:డ్ కార్డు వేస్తామని చెప్పింది. దీంతో పాటు మరికొన్ని రాయితీలను కూడా ప్రకటించేందుకు కమలం పార్టీ సిద్ధమవుతుంది. బీజేపీ పూర్తిస్థాయి మేనిఫేస్టో బయటకు వస్తే కాని తెలియదు కానీ, బయట ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లోనూ బీజేపీ ఉచిత హామీలను ప్రకటించింది. ఇక్కడ కూడా అదే బాటలో ప్రయాణం చేస్తుందని అంటున్నారు. మరి ప్రజలు ఈ హామీలను నమ్మి ఎవరికి ఓటేస్తారన్నది అర్థం కాకుండా ఉంది. అలాగే మార్పును కోరుకోవద్దని, బోరు కొట్టిందని బోల్తా పడవద్దని బీఆర్ఎస్ చెబుతుండగా, అహంకారం పోవాలి కాంగ్రెస్ రావాలి అంటూ హస్తం పార్టీ ముందుకు వెళుతుంది. బీజేపీ కూడా తామే అధికారంలోకి వస్తామని చెబుతుంది. మరి చివరకు ఏం జరుగుతుందన్నది చూడాలి.

# ఢిల్లీని మళ్లీ కమ్మేసిన కాలుష్యం

417,పంజాబీ బాగ్‌లో 423,జహంగిర్‌పురిలో 428 గా నమోదయ్యాయి. కాలుష్యాన్ని కంట్రోల్ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. పొల్యూషన్ ఎక్కువగా ఉన్న 13 హాట్‌స్పాట్‌లను గుర్తించింది. ఆ ప్రాంతాల్లో ఢిల్లీ ఫైర్ సర్వీసెస్ కి చెందిన ట్రక్‌లు గాల్లోకి నీళ్లు జల్లుతున్నాయి. అలా అయినా కొంత వరకూ పొగమంచు తగ్గిపోతుందని భావిస్తోంది. ప్రస్తుతం అక్కడున్న గాలిని పీల్చడం అంటే 10 సిగరెట్‌లు తాగినదానితో సమానం అని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

### రాజకీయ రచ్చ..

ఇక ఈ సమస్య రాజకీయాల్నీ వేడెక్కించింది. ఆమ్ ఆద్మీ పార్టీ, బీజేపీ మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. దీపావళికి బాంబులు కాల్చకుండా కట్టడి చేయడంలో ఆప్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తోంది బీజేపీ. అందుకు ఢిల్లీ పర్యావరణ మంత్రి గోపాల్ రాయ్ తీవ్రంగా స్పందించారు. ఢిల్లీ పొల్యూషన్ కంట్రోల్ కమిటీ మొత్తం 35 సిటీల్లోని కాలుష్యాన్ని ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తుంది. అందులో 24 సిటీలు అత్యంత దారుణమైన స్థితిలో ఉన్నాయి. కాలుష్యం రోజురోజుకీ తీవ్రమవుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఢిల్లీ నుంచి జైపూర్‌కి వెళ్లారు. ఈ మధ్య కాలంలో అనారోగ్యంతో బాధ పడుతున్న ఆమె వైద్యుల సలహా మేరకు జైపూర్‌కి వెళ్లారు. మరో రెండు రోజుల పాటు అక్కడే ఉండనున్నారు.

# కర్ణాటక నుంచి రాజ్యసభకు కోదండరాం.?

చర్చల్లో కాంగ్రెస్ పార్టీ ముందు ఆరు అంశాలను పెట్టామని , కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వాటిని అమలు చేసేందుకు హామీ ఇచ్చిందని కోదండరాం తెలిపారు. నాణ్యమైన విద్య, వైద్యం ప్రజలకు అందించాలని , కుటీర పరిశ్రమల ఎదుగుదలకు కృషి చేయాలని , సాంప్రదాయ వృత్తులు, రైతులకు ఆదాయ భద్రత కల్పించాలని ,రైతుల భూములకు రక్షణ, ప్రజాస్వామ్య పాలన నెలకోల్పాలని, ఉద్యమ కారులకు సంక్షేమ కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలన్న ఆరు డిమాండ్ల అమలుకు హస్తం పార్టీ ఓకే చెప్పినందుకే ఈ ఎన్నికల్లో తాము పోటీ చేయకుండా కాంగ్రెస్ కు మద్ధతు ఇస్తున్నట్లు కోదండరాం చెప్పారు.

### కర్ణాటక నుండి రాజ్యసభకు ఫ్రోఫెసర్ కోదండరాం

కర్ణాటక రాష్ట్రం నుండి ఫ్రోఫెసర్ కోదండరాం ను రాజ్యసభకు పంపుతామని రాహుల్ గాంధీ స్పష్టమైన హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. రాజ్యసభతో పాటు మూడు ఎమ్మెల్సీలు, 10 కార్పోరేషన్ పదవులు తమ పార్టీ నేతలకు ఇవ్వాలని టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం, ఇతర టీజేఎస్ నేతలు రాహుల్ ను కోరినట్లు సమాచారం. అయితే చివరకు రాజ్యసభ సీటుతో పాటు 2 ఎమ్మెల్సీలు, ఐదు కార్పోరేషన్ పదవులు కట్టబెట్టేందుకు కాంగ్రెస్ అధినాయకత్వం ఒప్పుకోవడంతో కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో మద్దతు ఇవ్వడానికి టీజేఎస్ అంగీకరించినట్లు తెలిసింది.

### ఎన్నికల రాజకీయాల్లో టీజేఎస్‌కు చేదు అనుభవం

గత ఎన్నికల్లో టీజేఎస్ మహకూటమి తరపున 8 స్థానాల్లో పోటీ చేసింది. ఆ ఎన్నికల్లో ఫ్రోఫెసర్ కోదండరాం తమ అభ్యర్థుల గెలుపుకు ప్రచారం చేశారే తప్ప ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఆతర్వాత జరిగిన ఖమ్మం, నల్గొండ , వరంగల్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీగా పోటీ చేసి ఓడిపోయారు. ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చడంలో కీలకంగా వ్యవహరించిన కోదండరాం నేతృత్వంలో ఆవిర్భవించిన పార్టీకి మొదట్లో మంచి క్రేజ్ వచ్చినా తర్వాత నేతలందరూ ఎవరి దారి వారు చూసుకోవడంతో వెనుకబడిపోయింది.

### పోటీ చేయాలన్న కాంగ్రెస్ ఆఫర్ ను వద్దనుకున్న కోదండరాం

2023 తెలంగాణ ఎన్నికల్లో తెలంగాణలో నర్సంపేట, సూర్యపేట, జహీరాబాద్, ఎల్లారెడ్డి, ముథోళ్, కోరుట్ల, గద్వాల సీట్లలో తమ అభ్యర్థులను బరిలో దింపేందుకు తెలంగాణ జన సమితి సిద్ధమయింది. కాంగ్రెస్ తో పొత్తు సందర్భంగాను ఈ సీట్లలో పోటీ చేస్తామని ఆ పార్టీ పెద్దల ముందు ప్రతిపాదించింది. అయితే సర్వేల్లో తెలంగాణ జన సమితి అభ్యర్థులు గెలిచే అవకాశాలు లేవని తేలడంతో కాంగ్రెస్ అధినాయకత్వం కోదండరాంను రాజ్యసభకు పంపుతామని, ఈ ఎన్నికల్లో టీజేఎస్ అభ్యర్థులను పోటీకి నిలపకుండా తమకు మద్ధతు ఇవ్వాలని కాంగ్రెస్ అధినాయకత్వం కోరినట్లు సమాచారం. అయితే ఈ ఎన్నికల్లో కోదండరాం పోటీ చేస్తానంటే మంచిర్యాల, హన్మకొండ, జనగాం స్థానాల్లో ఎక్కడి నుండైనా పోటీ చేయవచ్చని కాంగ్రెస్ ఆఫర్ ఇచ్చినట్లు సమాచారం. అయితే తానొక్కడినే పోటీ చేస్తే అది పార్టీలో చెడు సంకేతానికి దారి తీస్తుందని, ఈ ఎన్నికల్లో పోటీ చేయకుండా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ కు మద్ధతుగా ప్రచారం చేస్తేనే మంచిదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు తెలిసింది.

### కాంగ్రెస్ హైకమాండ్‌తోనే కోదండారం చర్చలు

దీంతో టీజేఎస్ కు ఒక రాజ్య సభ, రెండు ఎమ్మెల్సీలు, ఐదు కార్పోరేషన్ పదవులు ఇచ్చేందుకు కాంగ్రెస్ అధినాయకత్వం సిద్ధమయినట్లు సమాచారం. అయితే పదవులన్నింటిపై రాష్ట్ర నాయకత్వంతో కాకుండా కాంగ్రెస్ అధినాయకత్వంతోనే చర్చలు జరిగినట్లు టీజేఎస్ నేతలు చెబుతున్నారు.

# రెగ్యులర్ బెయిల్‌పై ముగిసిన వాదనలు

చేసిన పిటిషన్ పైనా విచారణ పూర్తయింది. తీర్పు రిజర్వ్ లో ఉంది. పలుమార్లు వాయిదా పడిన తర్వాతా దీపావళి సెలవుల తర్వాత తీర్పును ప్రకటిస్తామని ధర్మానసం ప్రకటించింది. ఆ తీర్పు చంద్రబాబు కేసుల విషయంలో అత్యంత కీలకం కానుంది. ఇప్పటికే చంద్రబాబు నాలుగు వారాల మధ్యంతర బెయిల్ పై ఉన్నారు. చంద్రబాబు నాయుడును స్కిల్ స్కాం కేసులో అక్రమంగా అరెస్ట్ చేశారని ఆయన తరపు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదించారు. ఎన్నికలకు ముందు కావాలనే చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేశారని తెలిపారు. పోలీసులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని ప్రభుత్వ పెద్దలకు కాదన్నారు. అడ్వకేట్ ఎథిక్స్ విరుద్ధంగా డిల్లీలో ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి ఢిల్లీలో ప్రెస్ మీట్ పెట్టి అసత్యాలు ప్రచారం చేశారన్నారు. చంద్రబాబు గుండె, చర్మ సంబంధిత వ్యాధులు ఎదుర్కొంటున్నారని అన్నారు. స్కిల్ స్కాం కేసులో చంద్రబాబు నాయుడును ఇరికించేందుకే ఫోరెన్సిక్ రిపోర్ట్ తయారు చేశారని ఆరోపించారు. ఇప్పటికే చంద్రబాబు కంటికి శస్త్రచికిత్స జరిగిందని ఇందుకోసం మరింత వైద్యం చేయించుకోవాల్సి ఉందని సిద్ధార్థ లూథ్రా కోర్టుకు తెలియజేశారు. మరోవైపు చంద్రబాబు నాయుడు గుండె సంబంధిత సమస్యలు ఎదుర్కొంటున్నారని దానికి మరింత వైద్యం చేయించుకోవాల్సి ఉందని అందువల్లే రెగ్యులర్ బెయిల్ కోరుతున్నట్లు హైకోర్టులో సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. 2018లో నుంచి విచారణ జరుగుతోందంటున్నారని ఇప్పటికే ఏం తేల్చలేకపోయారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.అయితే చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ ఇవ్వొద్దని.. మెడికల్ రిపోర్టులు తప్పుడువని ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి కోర్టులో వాదించారు.

స్కిల్ స్కాం కేసులో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. మూడు 10 రూపాయలు నోట్లు ఉపయోగించి హవాలా ద్వారా కోట్లు చేతులు మార్చారని ఏఏజీ పొన్నవోలు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. చిన్నప్ప అనే వ్యక్తి ద్వారా హైదరాబాద్‌కు తరలించారని, బోస్ అనే వ్యక్తి ఫోన్ మెసేజ్‌ల ద్వారా ఈ విషయం బయట పడిందని పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదించారు. బోస్, కన్వేల్కర్ మెసేజ్‌ల ఆధారంగా మొత్తం డబ్బు హైదరాబాద్ చేరినట్లుగా తెలిసిందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సీమెన్స్ కంపెనీ కుంభకోణం జరిగిందని..నిధుల మళ్లింపు జరిగిందని నిర్ధారించారని తెలిపిందన్నారు. ఇరు వర్గాల వాదనలు విన్న హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. చంద్రబాబుమధ్యంతర బెయిల్ పూర్తయ్యే లోపు తీర్పు ప్రకటించకపోతే మరోసారి చంద్రబాబు తరపు న్యాయవాదులు కోర్టును ఆశ్రయించే అవకాశం ఉంది.

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 2 లక్షల ఉద్యోగాల భర్తీ

### కేసీఆర్, మల్లారెడ్డిపై విమర్శలు

సీఎం కేసీఆర్, మంత్రి మల్లారెడ్డి మేడ్చల్ జిల్లాలో తోడు దొంగల్లా భూకబ్జాలకు పాల్పడుతున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. నియోజకవర్గంలో మల్లారెడ్డి పేదోళ్ల గుడిసెలు కూల్చి, వారికి నీడ లేకుండా చేశారని మండిపడ్డారు. చెరువుల పక్కన భూములు కొని వాటిని మింగిన ఘనుడు మల్లారెడ్డి అని, అధికారులు అలాంటి వారిపై ఎందుకు చర్యలు తీసుకోరని నిలదీశారు. టికెట్లు అమ్ముకున్న మల్లారెడ్డికే కేసీఆర్ మళ్లీ టికెట్లు ఇచ్చారని, మరి కేసీఆర్ ఎన్ని వందల కోట్లకు టికెట్లు అమ్ముకున్నారో అని ప్రశ్నించారు. రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కుంగిందని, ప్రజాధనం వృథా అయ్యిందని దుయ్యబట్టారు. జవహర్ నగర్ డంపింగ్ యార్డుకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచి ఆగం చేసిన కేసీఆర్ ను పొలిమేరలు దాటే వరకూ తరమాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

### ఐటీ పార్కు ఏమైంది.?

మేడ్చల్ కు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తామన్న ఐటీ పార్కు ఎక్కడికి పోయిందని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ముదిరాజ్ లకు ఒక్క సీటు కూడా ఇవ్వలేదని, కేసీఆర్ ను గద్దె దింపే సమయం ఆసన్నమైందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతామన్నారు. హస్తం గుర్తుకు ఓటేసి తమను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

### హామీల జల్లు

ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రజలకు హామీల జల్లు కురిపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. రైతులందరికీ ఉచిత విద్యుత్, ఉపాధి హామీ పనికి వెళ్లే ప్రతి ఒక్కరికీ రైతు బంధు కింద రూ.12 వేలు, ఇందిరమ్మ ఇళ్లు, విద్యార్థులకు యువ వికాసం కింద రూ.5 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారు. పేదింట్లో ఆడపిల్ల పెళ్లికి రూ.లక్ష నగదు, తులం బంగారం అందిస్తామన్నారు.

# జగన్‌కు బహిరంగలేఖ

విద్యార్థుల సమస్యలపై నారా లోకేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి లేఖ రాశారు. డిగ్రీ, పీజీ విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు బకాయిలు రూ.1,650 కోట్లు పెండింగ్‌లో ఉంచడంతో కాలేజీల యాజమాన్యాలు విద్యార్థులని పరీక్షలు రాయనీయడంలేదని అన్నారు. చదువు పూర్తయిన విద్యార్థులకు మార్కులలిస్టులు, ఇతర సర్టిఫికెట్లు జారీని నిలిపేశాయని అన్నారు. "పైచదువులు, ఉద్యోగ పరీక్షలు, ఇంటర్వ్యూలకి హాజరయ్యే విద్యార్థులు సర్టిఫికెట్లు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. డిగ్రీ మధ్యలో ఉన్న విద్యార్థులు పరీక్షలకి దూరం అవుతున్నారు. లక్షలాది మంది విద్యార్థుల ఆందోళనలు దృష్టిలో ఉంచుకుని తక్షణమే ఫీజులు విడుదల చేయాలి. 2020-21 బకాయి రూ.600 కోట్లను చెల్లించేది లేదని తేల్చేసిన మీ సర్కారు, 2022-23లో నాలుగో టెర్మ్ ఫీజులు రూ.600 కోట్లు చెల్లించాల్సి ఉంది. నాలుగేళ్లుగా పీజీ కోర్సుల బకాయిలు రూ.450 కోట్లు పెండింగ్‌లో ఉంది. టిడిపి ప్రభుత్వ హయాంలో పీజీ కోర్సులకి ఫీజులు చెల్లించగా, మీరు వచ్చాక నిలిపేశారు.విద్యాదీవెన, వసతిదీవెన ద్వారా పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ అమలు చేస్తున్నామని ప్రచారం చేసుకుంటున్న మీరు ఈ నాలుగున్నరేళ్లలో ఒక్క ఏడాదీ సకాలంలో విద్యార్థుల ఫీజురీయింబర్స్ మెంట్ చేయలేదు. ఫీజులు చెల్లించాలంటూ కాలేజీల నుంచి తీవ్రమైన ఒత్తిడితో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళనలో ఉన్నారు. ఫీజులు కట్టలేదని కొన్ని కాలేజీలు పరీక్షలు నిర్వహించకుండా విద్యార్థులను ఇబ్బందులకి గురిచేస్తున్నాయి. కేంద్రం ఎస్సీ, ఎస్టీల విద్యార్థులకి ఇస్తున్న 60 శాతం ఫీజు ఏ లెక్కలోనా చూపకుండా మీరే విద్యాదీవెన ఇస్తున్నట్టు చేస్తున్న ప్రచారం ప్రజల్ని మోసగించడమే. కొత్తగా విద్యా దీవెన డబ్బులను విద్యార్థి, వాళ్ల తల్లి జాయింట్ అక్కౌంటులో వేస్తామంటూ మెలిక పెట్టడం విద్యార్థుల్ని మరింత ఇబ్బందులు గురిచేసే ప్రహసనం. విద్యాదీవెన, వసతి దీవెన అంటూ పేర్లు పెట్టి, విపరీతంగా ప్రచారం చేసుకోవడం తప్పించి జరిగిన మేలు శూన్యం. మొండివైఖరి, ప్రచారార్భాటాలు మాని అర్జంటుగా ఫీజు రీయింబర్స్మెంట్ పాత బకాయిలు, ప్రస్తుత విద్యాసంవత్సరం ఫీజులు చెల్లించాలని కోరుతున్నాను" అని నారా లోకేశ్ లేఖలో రాశారు.

# ఆరు గ్యారంటీలు కాదు అంతకు మించి

విస్తృతం గా ప్రజల్లోకి తీసుకెళ్లింది. అదే సమయంలో వివిధ వర్గాలకు డిక్లరేషన్లు ప్రకటించింది. అన్నీ కలిపి తాజాగా మేనిఫెస్టో ప్రకటించనుంది. నేడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే హైదరాబాద్ వస్తున్నారు. ఆయన మేనిఫెస్టోను విడుదల చేయనున్నారు.

### పేదల పెళ్లిళ్లకు తులం బంగారం హామీ

కాంగ్రెస్ మేనిఫెస్టోను ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు. ఇప్పటికే పేదలకు పెళ్లిళ్లకు సాయం కింద రూ. లక్ష వరకూ నగదు ఇస్తున్నారు. ఆ నగదుతో పాటు ఇక నుంచి తులం బంగారం ఇవ్వాలని భావిస్తున్నారు. ఈ అంశాన్ని మేనిఫెస్టోలో పెట్టనున్నారు. అలాగే. చాలా కాలం నంచి ధరణని రద్దు చేస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. ధరణి స్థానంలో భూభారతి అనే విధానాన్ని తెస్తామని ధరణిలో ఉన్న లోపాలన్నింటనీ సవరిస్తామని కాంగ్రెస్ పార్ట హామీ ఇవ్వనున్నట్లుగా తెలుస్తోంది. అలాగే సిటిజన్ చార్ట్ కి చట్టబద్దత కల్పించే ఆలోచనచేస్తున్నరు.

### ఇక రేషన్ కార్డుపై సన్నబియ్యం పంపిణీ

బీఆర్ఎస్ మేనిఫెస్టోలో తామ మూడో సారి గెలిస్తే సన్నబియ్యం పంపిణీ చేస్తామని హామీ ఇచ్చింది. కాంగ్రెస్ పార్టీ కూడా అదే హామీ ఇస్తోంది. తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికి సన్న బియ్యం పంపిణీ చేస్తామని మేనిపెస్టోలో పెట్టే అవకాశం ఉంది. ఏపీలో వైసీపీ ప్రభుత్వం మొదట్లో సన్నబియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించుకుంద. ప్రకటనలు, సంచులు కూడా ఆర్డర్ ఇచ్చింది. కానీ సన్నబియ్యం పంపిణీ సాధ్యం కాదని తేలడంతో సన్నబియ్యం ఇస్తామని తాము ఎప్పుడూ చెప్పలేదని అప్పటి మంత్రి కొడాలి నాని ప్రకటించారు. ఆ తర్వాత సన్నబియ్యం ప్రస్తావన వైసీపీ తీసుకు రాలేదు. ఇప్పుడు తెలంగాణలో రెండు ప్రధాన పార్టీలు సన్నబియ్యం హామీ ఇస్తున్నాయి. కర్ణాటకలో కూడా కాంగ్రెస్ హామీ ఇచ్చింది కానీ బియ్యం లేకపోవడం వల్ల డబ్బుల ఇస్తోంది.

### పేదలకు మేలు చేసే పలు సంక్షేమ పథకాలు

అలాగే అమ్మ హస్తం పథకం పేరుతో 9 నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలని నిర్ణయించకున్నారు. ఆర్ఎంపీలకు గుర్తింపు కార్డు, రేషన్ డీలర్లకు గౌరవ వేతనం , వార్డు సభ్యులు గౌరవ వేతనం, ఎంబీసీ లకు ప్రత్యేక కార్పొరేషన్ , ట్రాన్స్ జెండర్లకు ఆటోలు ,ప్రత్యేక సంక్షేమ పథకాలు , జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రత్యేక పథకాలను పెట్టనున్నట్లుగా మేనిఫెస్టోలో కాంగ్రెస్ హామీ ఇచ్చే అవకాశం ఉంది. బీఆర్ఎస్ పార్టీ కన్నా మెరుగైన హామీట్కలు ఇవ్వాలని ప్రజల్ని ఆకట్టుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. కాంగ్రెస్ అంటే సంక్షేమ రాజ్యమని మరోసారి నిరూపిస్తామని అంటున్నారు.

# ఎన్నికల్లో ఫైనల్ లిస్ట్ ఇదే

**హైదరాబాద్ :** తెలంగాణ ఎన్నికల బరిలో 2,290 మంది అభ్యర్థులు నిలిచినట్లు ఎన్నికల సంఘం గురువారం ప్రకటించింది. బుధవారంతో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియగా, 608 మంది పోటీ నుంచి తప్పుకొన్నారు. అత్యధికంగా ఎల్బీ నగర్ లో 48 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్లు ఈసీ తెలిపింది. అత్యల్పంగా బాన్సువాడ, నారాయణపేట నియోజకవర్గాల్లో ఏడుగురు అభ్యర్థులు పోటీలో ఉన్నారని పేర్కొంది. ఇక, బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ బరిలో నిలిచిన గజ్వేల్ నియోజకవర్గంలో 44 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఇక్కడ అత్యధికంగా 70 మంది స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకున్నారు.

సీఎం పోటీ చేస్తోన్న మరో నియోజకవర్గం కామారెడ్డిలో 39 మంది అభ్యర్థులు తుది పోరులో ఉన్నారు. మునుగోడులో 39 మంది, పాలేరు 37, కోదాడ 34, నాంపల్లి 34, ఖమ్మం 32, నల్గొండ 31, కొత్తగూడెం 30, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో 10 మంది ఎన్నికల బరిలో నిలిచారు. ప్రధానమైన నామినేషన్ల ఘట్టం పూర్తి కాగా అధికార బీఆర్ఎస్ సహా కాంగ్రెస్, బీజేపీలు ప్రచారం ముమ్మరం చేశాయి. ఇప్పటికే సీఎం కేసీఆర్ రెండో విడత ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొంటూ తమ అభ్యర్థుల తరఫున ప్రచారం జోరు పెంచారు. టీపీసీసీ చీఫ్ రేవంత్ ఆధ్వర్యంలో ఆ పార్టీ అభ్యర్థులు ప్రజల్లోకి వెళ్తూ తమ మేనిఫెస్టోను వివరిస్తున్నారు. అటు బీజేపీ సైతం బీసీలకు తాము ఇచ్చిన ప్రాధాన్యత వివరిస్తూ ప్రచారం జోరు పెంచింది.రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలకు ఈ నెల 30న పోలింగ్ జరగనుండగా, 28తో ప్రచార పర్వం ముగియనుంది. డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ క్రమంలో ఎన్నికల అధికారులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా పటిష్ట చర్యలు చేపడుతున్నారు. కేంద్ర బలగాలు, రాష్ట్ర పోలీసులు సమన్వయంతో ఎన్నికల భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

# దండుపాళ్యం బ్యాచ్‌తో జాగ్రత్త

వికారాబాద్ (ప్రశ్న న్యూస్) ఎన్నికల్లో ఓటు వేసేటప్పుడు ప్రజలు ఆలోచించి, విచక్షణతో ఓటెయ్యాలని మంత్రి కేటీఆర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన రంగారెడ్డి, వికారాబాద్ లోని రోడ్ షోల్లో ప్రసంగించారు. పని చేసే ప్రభుత్వాన్ని, నాయకున్ని ప్రోత్సహించడం ప్రజల బాధ్యత అని చెప్పారు. సీఎం కేసీఆర్ ను ప్రజలు రెండుసార్లు ఆశీర్వదిస్తే అభివృద్ధి, సంక్షేమం ప్రజల కళ్ల ముందే కనిపిస్తున్నాయని చెప్పారు. ఎన్నికలు రాగానే కాంగ్రెస్, బీజేపీలు ఆగమాగం చేస్తారని వారి మాటలు నమ్మొద్దని సూచించారు. కరెంట్ కావాలో, కాంగ్రెస్ కావాలో ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. హస్తం పార్టీకి ఇప్పటికే అనేక సార్లు ఛాన్స్ ఇచ్చారని, మళ్లీ ఇప్పుడొచ్చి మరో ఛాన్స్ ఇచ్చారని అడుగుతున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ను ఓడించేందుకు దండుపాళ్యం బ్యాచ్ బయలుదేరిందని, అప్రమత్తంగా ఉండాలని కేటీఆర్ సూచించారు. చేవెళ్లకు ఇచ్చిన మాట ప్రకారం 111 జీవోను ఎత్తేశామని, అందులోని న్యాయపరమైన చిక్కులను పరిష్కరిస్తామని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ను మళ్లీ గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు.

### ఆ ఘనత కేసీఆర్ దే

సీఎం కేసీఆర్ అన్ని రంగాలను అభివృద్ధి చేసేలా పాలన సాగిస్తున్నారని, అన్ని మతాలకు సమ ప్రాధాన్యం ఇచ్చిన నేత అని కేటీఆర్ కొనియాడారు. బతుకమ్మ, రంజాన్, క్రిస్మస్ ఇలా ఏ పండుగ వచ్చినా బీఆర్ఎస్ ప్రభుత్వం కానుకలు అందజేసిందని, భాగ్యనగరాన్ని ప్రశాంత నగరంగా మార్చిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని చెప్పారు. 'బీఆర్ఎస్ పాలనలో విద్యుత్, తాగునీటి సమస్యలు పరిష్కారమయ్యాయి. రైతులకు 24 గంటల కరెంట్ ఇస్తున్నాం. రేవంత్ రెడ్డి కరెంట్ సరఫరాపై అనుమానం ఉంటే తీగలు పట్టుకుని చూడాలి. కరెంట్ గురించి మాట్లాడే అర్హత రేవంత్ రెడ్డికి లేదు.' అని కేటీఆర్ పేర్కొన్నారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కరోనా వల్ల, కాంగ్రెస్ నేతల కేసుల వల్లే జాప్యం అవుతోందని స్పష్టం చేశారు.

### డిసెంబర్ తర్వాత కొత్త పథకాలు

డిసెంబర్ తర్వాత 4 కొత్త పథకాలు వస్తున్నాయని కేటీఆర్ తెలిపారు. డిసెంబర్ 3 తర్వాత కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని చెప్పారు. సౌభాగ్యలక్ష్మి కింద ప్రతి ఆడబిడ్డకు రూ.3 వేల సాయం అందిస్తామని, తెల్ల రేషనా కార్డుదారులందరికీ సన్న బియ్యం ఇస్తామని తెలిపారు. ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా, రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. తెలంగాణకు ఉన్న ఏకైక గొంతుక కేసీఆర్ అని ఆయన్ను ఓడించేందుకు కాంగ్రెస్, బీజేపీలు కుట్రలు పన్నుతున్నాయని, అలాంటి వాటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఆ దండుపాళ్యం బ్యాచ్ ను తరిమికొట్టాలని, కర్ణాటకలో కాంగ్రెస్ ను గెలిపించి ప్రజలు ఇప్పుడు బాధ పడుతున్నారని ఎద్దేవా చేశారు. ఆ తప్పు తెలంగాణలో పునరావృతం కాకూడదని, డిసెంబర్ 3న కేసీఆర్ ను మళ్లీ సీఎంగా గెలిపించుకుందామని కేటీఆర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# రైతుబంధు కావాలో రాబంధు కావాలో తేల్చుకోండి

రంగాల్లోనూ వృద్ధి సాధించిందని సీఎం కేసీఆర్ తెలిపారు. వ్యవసాయాన్ని పండుగలా మార్చామని, రైతులు బాగుండాలని నీటి పన్ను రద్దు చేశామన్నారు. 'ఉచిత కరెంట్, రైతుబంధు, రైతులు పండించిన పంటను నష్టం వచ్చినా సరే ప్రభుత్వమే కొనడం. రైతు చనిపోతే వారంలోపే బీమా వచ్చేలా చేస్తున్నాం. వందల రూపాయలు ఉన్న పింఛన్ ను వేల రూపాయలకు పెంచాం. మూడేళు ఆలోచించి ధరణి తెచ్చాం. దళారుల రాజ్యం లేకుండా చేశాం.' అని కేసీఆర్ వివరించారు.

### నా బాధ అదే

'ఈ తెలంగాణ నాశనం కావొద్దనేదే నా బాధ. మళ్లీ దుర్మార్గులు వచ్చి ధరణి తీసేస్తాం అంటున్నారు. కరెంట్ కావాలా? కాంగ్రెస్ కావాలా? రైతుబంధు కావాలా? రాబంధు కావాలా? అనేది ప్రజలు ఆలోచించుకోవాలి.' అని కేసీఆర్ పేర్కొన్నారు. 'మంది మాట పట్టుకొని మార్మానం పోతే.. మళ్లచ్చే వరకు ఇల్లు గాలిపోయిందని పెద్దలు చెప్పారు.' కాంగ్రెస్ ను నమ్మి ఓటేస్తే పరిస్థితి అట్లనే ఉంటదని ఎద్దేవా చేశారు. ప్రజల వద్ద ఉన్న ఒకే ఒక్క ఆయుధం ఓటు అని, దాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికలగానే ఎంతో మంది వచ్చి ఏవేవో మాట్లాడుతారని, వాటిని నమ్మొద్దని సూచించారు. చైతన్యం ఎక్కువగా ఉండే ప్రాంతం ఆదిలాబాద్ అని, నియోజకవర్గం బాగు కోసం ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటెయ్యాలని అన్నారు. ప్రజల గెలుపే నిజమైన ప్రజాస్వామ్యమని, కత్తి ఒకరికి ఇచ్చి యుద్ధం మరొకరిని చేయమంటే ఎలా అంటూ.? కేసీఆర్ ప్రశ్నించారు. నిజానిజాలు గమనించి ఓటెయ్యాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

### బీజేపీకి బుద్ధి చెప్పాలి

రాష్ట్రంలో అన్ని మతాల వారు కలిసిమెలిసి ఉంటున్నారని, మతపిచ్చి లేపే బీజేపీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని, చెత్తకుప్పలో పారేయాలని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణకు ఏమీ చేయని బీజేపీ ఓటెందుకెయ్యాలని నిలదీశారు. గతంలో మంచినీళ్ల కోసం ఎంతో బాధ పడ్డామని, అందుకే ఆలోచించి మిషన్ భగీరథ తెచ్చామని చెప్పారు. 'బోథ్ ను రెవెన్యూ డివిజన్ చేస్తాం. డిగ్రీ కళాశాల మంజూరు చేస్తాం. ఇక్కడ కూరగాయలు ఎక్కువగా పండిస్తున్నందున కోల్డ్ స్టోరేజీ మంజూరు చేస్తాం. గిరిజనులకు ఇప్పటికే పోడూ భూముల పట్టాలిచ్చాం. గిరిజనేతరులకు కూడా వచ్చే దఫాలో పట్టాలిస్తాం. ఎన్నికల్లో ప్రజలు గెలవాలి.' అని కేసీఆర్ అన్నారు.

### కేసీఆర్ సభలో బుల్లెట్లు

మెదక్ జిల్లా నర్సాపూర్ లో జరుగుతున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలో బుల్లెట్లు లభ్యం కావడం కలకలం రేపింది. ఈ సభలో జనంలో ఒకడిగా వచ్చిన ఓ వ్యక్తి వద్ద రెండు బుల్లెట్లను పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఆ వ్యక్తిని అస్లాం అని గుర్తించారు. సభా ప్రాంగణంలోకి వస్తుండగా పోలీసులు అందరినీ తనిఖీలు చేస్తున్న సమయంలో అతని వద్ద ఈ బుల్లెట్లు పోలీసులకు దొరికాయి. అస్లాం అనే వ్యక్తి సంగారెడ్డి జిల్లా రాయికోడ్‌కి చెందిన యువకుడు. ఇతడ్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# ~శౌసింగ్ ఇళ్ల వేగం పెంచండి

**విజయవాడ :** నిర్మాణ శాఖపై ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. హౌసింగ్ కింద ఇళ్ల నిర్మాణం వేగాన్ని పెంచాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గడిచిన అక్టోబరులో 7.43 లక్షల ఇళ్లను ఇప్పటికే మహిళలకు అందించామని అధికారులు సీఎంకు తెలిపారు. ఫిబ్రవరి నాటికి మరో 5 లక్షల ఇళ్లు పూర్తి చేసే దిశగా ముందుకు సాగుతున్నామని అధికారులు చెప్పారు. వీటికి సంబంధించిన పనులు చాలా చురుగ్గా సాగుతున్నాయని వెల్లడించారు.కాలనీల్లో మౌలిక సదుపాయాలపై నిరంతరం పర్యవేక్షణ జరపాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఎక్కడ ఏ సమస్యను గుర్తించినా వెంటనే దాన్ని సరిదిద్దేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కరెంటు, తాగునీరు, సోక్ పిట్స్ ఉన్నాయా? లేవా? అన్నవాటిపై ఆడిట్ చేయించాలన్నారు. ఇళ్ల నిర్మాణం కోసం ఇప్పటిరకూ 12,72,143 మంది అక్కచెల్లెమ్మలకు పావలా వడ్డీకే రూ.35వేల చొప్పున రుణాలు అందించామన్నారు సీఎం జగన్. రూ.4,483 కోట్ల రుణాలు అక్కా చెల్లెమ్మలు అందుకున్నారన్నారు. పావలా వడ్డీ రుణాలపై చెల్లించాల్సిన మిగిలిన వడ్డీ భారాన్ని ప్రభుత్వం భరించనుందన్నారు.ఇప్పటి వరకూ తీసుకున్న రుణాలపై వడ్డీ డబ్బు విడుదలకు సన్నద్ధం కావాలని సీఎం అధికారులను ఆదేశించారు.టిడ్కో ఇళ్ల నిర్మాణంపైనా సీఎం సమీక్ష నిర్వహించారు. టిడ్కో ఇళ్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్న సీఎం ఆదేశించారు. లబ్ధిదారులతో ఏర్పాటు చేసిన అసోసియేషన్లు సమర్థవంతంగా పని చేసేలా వారికి తగిన అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన లక్షల విలువైన ఆస్తిని ఎలా నిర్వహించుకోవాలన్నదానిపై వారికి అవగాహన ఇవ్వాలన్నారు. తద్వారా భవనాలు నిరంతరం నాణ్యతగా ఉండేలా, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోగలుగుతారన్నారని వెల్లడించారు. ఈ విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సీఎం చెప్పారు.

# వారు మసీదుకు వెళ్లి రాముడ్నే మొక్కుతారు

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రచారంలో భాగంగా మసీదుకు వెళ్లిన రాజకీయ నాయకులు టోపీలు పెట్టుకుని అల్లాను మొక్కడం లేదని వ్యాఖ్యలు చేశారు. కనీసం అల్లా గురించి ఆ నేతలకు తెలియదని, టోపీ పెట్టుకొని రాముడిని, సీతనే మొక్కుతున్నారని బండి సంజయ్ మాట్లాడారు. నేతలు మసీదుకు వచ్చి నమాజ్ చేస్తున్నారని ముస్లింలు అందరూ ఆ నేతలకు ఓట్లు గుద్దేస్తున్నారని అన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఇలానే జరుగుతుందా? కేటీఆర్ చెప్పాలని అన్నారు. కేసీఆర్ తీరు అవసరం అనుకుంటే రామాయణాన్ని మొత్తం మార్చేసి అయోధ్యలో రాముడు పుట్టలేదని తిరిగి చరిత్ర రాసినా రాస్తారని మాట్లాడారు. ఎన్నికలు రాగానే కేసీఆర్ కు రామ జన్మభూమి గుర్తుకొస్తుందని అన్నారు. వినాయక చవితికి మైకులు పెట్టుకోవాలంటే పోలీసుల పర్మిషన్ తీసుకోవాలా? అని బండి సంజయ్ ప్రశ్నించారు. దేవాలయాల్లో పూజలు చేసే సాధుసంతులు, పూజారులు బయటికి రావాల్సిన అవసరం ఉందని, దీనిపై గళం ఎత్తాలని పిలుపు ఇచ్చారు. తాను కర సేవలో పాల్గొన్నానని, ఆ విషయాన్ని తాను ధైర్యంగా చెబుతానని బండి సంజయ్ అన్నారు. బీజేపీని గెలిపిస్తే మియాపూర్ నుంచి సంగారెడ్డి దాకా మెట్రో రైలు లైను వేయిస్తామని హామీ ఇచ్చారు. మెట్రో ప్రాజెక్టులు ప్రధాని మోదీనే ఇస్తారని అన్నారు. గత ఎన్నికల సమయంలో కూడా కేసీఆర్ ఉద్యోగాలు ఇస్తానని చెప్పి, నిరుద్యోగ భృతి ఇస్తా అని చెప్పి ఎగ్గొట్టారని బండి సంజయ్ మండిపడ్డారు. యువతకి ఉద్యోగాలు రాకుండా చేసి, కేసీఆర్ కుటుంబంలో మాత్రం అందరికి రాజకీయ ఉద్యోగాలు తెప్పించుకున్నారని అన్నారు. ప్రధాని మోదీ 6 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చారని బండి సంజయ్ చెప్పారు.



# మొన్న రష్మిక .. నేడు కాజల్

## కాజోల్ డీఫేక్ వీడియోతో ఆకతాయల అల్లరి

నేషనల్ క్రష్ రష్మిక మందన్నా పై ఓ మార్ఫింగ్ వీడియోను క్రియేట్ చేసి ఆకతాయిలు ఇబ్బందిపెట్టిన విషయం తెలిసిందే. అయితే ఈ ఘటన మరువకముందే మరో స్టార్ నటిని ఆకతాయిలు టార్గెట్ చేశారు. బాలీవుడ్ నటి కాజోల్ పై ఓ డీప్ ఫేక్ వీడియో క్రియేట్ అయ్యింది. కాజోల్ ఫేస్‌ను వాడుకుని ఫేక్ వీడియో సృష్టించారు ఆకతాయిలు.

ఇందులో కాజోల్ మార్ఫింగ్ ముఖంతో ఉన్న ఆమె దుస్తులు మార్చుకున్నట్లు ఉంది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. కాగా దీనిపై నెటిజన్లు, కాజోల్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఫేక్ వీడియో అని.. దీనిని నమ్మొద్దంటూ పోస్టులు పెడుతున్నారు. రష్మిక మందన్నా సంబంధించిన ఓ డీప్‌ఫేక్ వీడియో వైరల్ అయిన విషయం తెలిసిందే. జారా పటేల్‌అనే ఓ సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌కి సంబంధించిన వీడియోకి రష్మిక ముఖాన్ని మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో అదికాస్తా వైరల్‌గా మారింది.

ఇక దీనిపై నెటిజన్లు, రష్మిక అభిమానులే కాదు పలువురు స్టార్స్ కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. అమితాబ్ బచ్చన్ మొదలుకుని, విజయ్ దేవరకొండ,నాగ చైతన్య, సాయి ధరమ్ తేజ్, మృణాల్ ఠాకూర్ ఇలా టాలీవుడ్ ప్రముఖులు అందరూ కూడా రష్మికకు మద్దతుగా నిలిచారు. దీనిపై వెంటనే యాక్షన్ తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మై నేమ్ ఈజ్ జ్యోతిగా హన్సిక




'దేశముదురు' సినిమాతో తెలుగు చిత్రసీమలో అరంగేట్రం చేసిన హన్సిక అతి తక్కువ సమయంలోనే అగ్రకథానాయికగా గుర్తింపు సొంతం చేసుకుంది. పలు సూపర్ హిట్ చిత్రాల్లో హీరోయిన్‌గా నటించిన ఆమె కథానాయికగా నటిస్తున్న లేడీ ఓరియెంటెడ్ చిత్రం 'మై నేమ్ ఈజ్ శృతి' శ్రీనివాస్ ఓంకార్ దర్శకత్వంలో వైష్ణవి ఆర్ట్స్ పతాకంపై బురుగు రమ్య ప్రభాకర్ నిర్మించారు. నవంబర్ 17న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోన్న సందర్భంగా.. హీరోయిన్ హన్సిక ఈ సినిమా గురించి ఆసక్తికర విషయాలు చెప్పుకొచ్చారు. మేకిన్ మాఫియా ముప్పును స్పృశించే డార్క్ థ్రిల్లర్ చిత్రమిది. ఈ నేపథ్యంలో సినిమా చేయడం ఇదే తొలిసారి. నా పాత్ర ఇందులో ఓ ట్రాప్‌లో పడుతుంది. శృతి యాడ్ ఏజెన్సీలో పనిచేస్తోంది. ఆమె పాత్ర ఒక పోరాట యోధురాలులాగా ఉంటుంది. ఆత్మవిశ్వాసం ఎక్కువ. దేనికీ వెనకడుగు వేయదు. ఎలాంటి అడ్డంకులు వచ్చినా వాటిని దాటుకుంటూ వెళ్తుంది. అలాంటి శృతికి ఓ భయంకరమైన, అధిగమించలేదని సమస్య ఎదురవుతుంది? దాని నుండి శృతి ఎలా బయటపడింది అనేదే ఈ చిత్ర కాన్సెప్ట్. వ్యక్తిగతంగా నాకు ఇలాంటి చిత్రాలంటే ఇష్టం. మా అమ్మ డెర్మటాలజిస్ట్. ఈ సినిమా చేసే క్రమంలో నిజంగా స్కిన్ మాఫియా ఉందా? అని అమ్మను అడిగాను. తను కూడా ఎక్కడో ఇలాంటి ఘటన జరిగినట్లు చదివానని చెప్పింది. ఈ మాఫియా ద్వారా సామాన్యుడి జీవితంలో చీకటి వ్యాపిస్తుంది. ఈ సినిమా కోసం దర్శకుడు శ్రీనివాస్ ఓంకార్ పరిశోధన చేస్తున్న సమయంలో కొన్ని అనుకోని సంఘటనలను ఫేస్ చేశారు. ఇటువంటి సున్నితమైన అంశాన్ని టచ్ చేస్తూ.. సినిమా చేయడం సవాలుతో కూడుకున్న అంశం. ఊహించని ట్విస్ట్‌లతో.. చూస్తున్న ప్రతి ఒక్కరికీ థ్రిల్ ఇస్తుందీ సినిమా. ఇలాంటి థ్రిల్లర్ స్పేస్‌లో భాగమైనందుకు చాలా హ్యాపీగా అనిపించింది. ÷నైల్ అవుట్‌పుట్‌తో చూసి చాలా హ్యాపీ. సాంకేతికంగానూ ఈ సినిమా అందరికీ నచ్చుతుంది. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ హైలెట్‌గా ఉంటుంది. ఈ ఫ్యామిలీ, ఫ్రెండ్లీ థ్రిల్లర్ ప్రతి కుటుంబాన్ని కదిలిస్తుంది. కొన్ని ప్రశ్నలను లేవనెత్తుతుంది. నేను ఇండస్ట్రీ కి వచ్చి 20 ఏళ్ళు అవుతుంది. ఇప్పటికి 50 చిత్రాల్లో నటించగా, ఇంకా భిన్నమైన పత్రాలు చేయాలనుంది. ప్రతి పాత్రను డ్రీం రోల్ గానే భావిస్తా. ప్రస్తుతం తమిళ చిత్రాలతో చాలా బిజీగా ఉన్నాను.. అందుకే నా తెలుగు ఫిల్మోగ్రఫీలో కొంత గ్యాప్ వచ్చింది. నా కెరీర్ విషయంలో ఎప్పుడూ బాధపడలేదు. అవకాశాలు ఉన్నా, లేకున్నా.. నేనిప్పుడూ ఇలానే ఉన్నాను. నటన పరంగా మాత్రం నేనింకా సంతృప్తి చెందలేదనే చెబుతాను.. ఇంకా ఎన్నో గొప్ప పాత్రలు చేయాలని ఉంది. నా కెరీర్ ప్రారంభంలో అల్లు అర్జున్, ప్రభాస్‌తో కలిసి పనిచేసినందుకు నేను గర్వపడుతున్నానని పేర్కొంది




# హరోంహరలో దేవి పాత్ర విడుదల

పవర్ ఆఫ్ సుబ్రమణ్యం నవంబర్ 22న విడుదల కానుంది. అంతకంటే ముందు సుధీర్ బాబు పాన్ ఇండియా చిత్రం 'హరోం హర' మేకర్స్ ప్రధాన పాత్రలను పరిచయం చేస్తున్నారు. 'సెహరి' ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా, ఎస్-ఎస్‌సి పతాకంపై సుమంత్ జి నాయుడు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్న మాళవిక శర్మ ను దేవి గా పరిచయం చేస్తూ మేకర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ని విడుదల చేశారు. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో మాళవిక చీరలో అందంగా, సాంప్రదాయకంగా ఆకట్టుకుంటోంది. ఆమె లార్డ్ సుబ్రహ్మణ్య స్వామి ముందు నిలబడి చిరునవ్వుతో కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ ఫస్ట్ లుక్ పిక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ సినిమాలో సునీల్ కీలక పాత్ర పోషిస్తుండగా, ఇటీవలే ఆయన క్యారెక్టర్ పోస్టర్‌ను విడుదల చేశారు. చిత్తూరు జిల్లా కుప్పంలో 1989 నాటి నేపథ్యంలో సాగే 'హరోం హర' కథలో సుధీర్ బాబు కుప్పం యాసలో డైలాగులు పలకనున్నారు. ప్రముఖ సాంకేతిక నిపుణులు ఈ చిత్రానికి పని చేస్తున్నారు.

అరవింద్ విశ్వనాథన్ సినిమా సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. చైతన్ భరద్వాజ్ సంగీతం సమకూరుస్తున్నారు. ది రివోల్ట్.. అనేది 'హరోం హర' ట్యాగ్ లైన్. ఇది సుధీర్ బాబు కెరీర్‌లో హై బడ్జెట్ మూవీగా రూపొందుతోంది. ఈ మూవీ తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.

# టైగర్-3 కి మంచి రెస్పాన్స్

## ఖుషీలో సల్మాన్ ఖాన్




బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ టైగర్ ఫ్రాంఛైజీ సినిమాలకు క్రేజ్ ఎలా ఉంటుందో తెలిసిందే. ఇదే జోనర్‌లో వచ్చిన టైగర్ 3 మరోసారి ఈ క్రేజ్‌ను బాక్సాఫీస్‌ను రుచి చూపించింది. మనీశ్ శర్మ దర్శకత్వంలో సల్మాన్ ఖాన్ హీరోగా నటించిన చిత్రం టైగర్ 3. కత్రినాకైఫ్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషించిన టైగర్ 3 దీపావళి కానుకగా నవంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం ఆ అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా సక్సెస్‌ఫుల్‌గా స్క్రీనింగ్ అవుతూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. టైగర్ 3 ఇప్పటివరకు గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద రూ. 271.50 కోట్లు వసూళ్లు రాబట్టింది. వీటిలో ఇండియా నుంచి రూ. 180.50 కోట్లకు పైగా.. ఓవర్సీస్ నుంచి 59.50 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టింది. సినిమాకు అద్భుతమైన రెస్పాన్స్ వస్తోన్న నేపథ్యంలో ప్రేక్షకులు, అభిమాన లోకానికి ధన్యవాదాలు తెలియజేశాడు సల్మాన్ ఖాన్. టైగర్ 3కి ప్రేక్షకులు, అభిమానుల నుండి వచ్చిన స్పందన పట్ల చాలా ఆనందంగా ఉంది. ప్రేక్షకులు టైగర్ 3 చిత్రానికి అద్భుతమైన ఓపెనింగ్స్ అందించారు. టైగర్ ఫ్రాంచైజీ మూడో భాగం కూడా విజయవంతమైన కథను అందిస్తున్నందుకు నేను చాలా సంతోషంగా ఉన్నానంటూ తన ఎక్జయిట్‌మెంట్ తెలియజేశాడు సల్లూభాయ్. మరి రానున్న రోజుల్లో టైగర్ 3 నిర్మాతలకు ఇంకెన్ని వసూళ్లు తెచ్చి పెడుతుందనేది చూడాలంటున్నారు సినీ జనాలు. ఇప్పటికే టైగర్ 3 విషయమేంటంటే సల్లూభాయ్ కెరీర్‌లో రూ.100 కోట్ల గ్రాస్ సాధించిన 17వ సినిమాగా నిలిచింది. దీంతో ఏ ఇండియన్ స్టార్ హీరో నమోదు చేయని అత్యంత అరుదైన రికార్డును నెలకొల్పి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తున్నాడు సల్లూభాయ్. హిందీ, తమిళం, తెలుగు భాషల్లో గ్రాండ్‌గా విడుదలైన టైగర్ 3లో అశుతోష్ రాణా, అనుప్రియా గోయెంకా, రిద్ధి డోగ్రా, అంగద్ బేడి కీలక పాత్రల్లో నటించారు. టైగర్ ఫ్రాంఛైజీలో ఏక్తా టైగర్, టైగర్ జిందా హై తర్వాత వస్తున్న సినిమా కావడం, అంచనాలకు టైగర్3 ఏ మాత్రం తగ్గకపోవడంతో అభిమానులు సంబురాలు చేసుకుంటున్నారు. ఉన్నాయి. టైగర్ 3 ఐమాక్స్ ఫార్మాట్‌లో కూడా విడుదలైంది. యశ్ రాజ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఆదిత్యా చోప్రా తెరకెక్కించిన ఈ చిత్రానికి ప్రీతమ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించాడు.



# సంక్రాంతి బరిలో పలు సినిమాలు

## గుంటూరు కారం సహా పలు సినిమాల విడుదల

ప్రతి సంక్రాంతి పండుగ సినీ పరిశ్రమలో చాలా ముఖ్యమైనది. ఆ రోజునే చాలామంది నిర్మాతలు తమ సినిమాలను థియేటర్లలో విడుదల చేసి తమ తమ అదృష్టాలను పరీక్షించుకుంటూ ఉంటారు. ఈ క్రమంలో 2024 సంక్రాంతికి కూడా ఒకటి కాదు రెండు కాదు ఏకంగా డజన్ సినిమాల వరకు విడుదలకు సిద్ధమయ్యాయి. మళ్లీ ఇందులోనూ అందరూ పెద్ద స్టార్లు, బడా సంస్థల నుంచి భారీ బడ్జెట్‌తో వస్తున్నవే కావడం విశేషం. ముఖ్యంగా మహేశ్‌బాబు గుంటూరుకారం, రజనీకాంత్ లాల్ సలామ్, నాగార్జున నా సామిరంగా, వెంకటేశ్ సైంధవ్, విజయ్ దేవరకొండ ఫ్యామిలీ స్టార్, రవితేజ ఈగల్, ప్రశాంత్ వర్మ హనుమాన్, సుందర్ సీ అరణ్మై4 ,శివ కార్తికేయన్ అయలాన్(ం÷ూజ్గీ÷జీజీని), ధనుష్ కెప్టెన్ మిల్లర్ (అజూబిజీతిని ఓత్గి÷గ్ర÷స), విజయ్ సేతుపతి హ్యాపీ క్రిస్మస్ వంటి సినిమాలు ఈ సంక్రాంతికి విడుదల చేయనున్నట్లు ఇప్పటికే మేకర్స్ ప్రకటించి ప్రమోషన్స్ కూడా ప్రారంభించారు. అయితే ఎన్నడూ లేని విధంగా 10,12 సినిమాలు పొంగల్ రిలీజ్‌కు సిద్ధం అవుతుండడంతో మేకర్స్, సినీ అభిమానుల్లో కాస్త కలవరం మొదలైంది. ఇన్ని సినిమాలు విడుదలైతే వాటికి థియేటర్లు దొరకడం, కలెక్షన్లు కావడం చాలా కష్టం అయ్యే పరిస్థితులు ఉండడంతో ఈ రేసులో నుంచి ఎవరైనా తప్పుకుంటారా లేదా అనే చర్చలు మొదలయ్యాయి. ఇందులో ఈగల్, హనుమాన్ సినిమాలు వాయిదా వేసుకుంటున్నారారని సోషల్ మీడియాలో వార్తలు వచ్చినా సదరు నిర్మాతలు ఖండించి మేము వెనకడుగు వేసేదే లేదని సినిమాను తప్పకుండా విడుదల చేస్తామంటూ ప్రకటించారు. నా సామిరంగా విషయం తెలియాల్సి ఉంది. ఈక్రమంలో తాజాగా దిల్ రాజు నిర్మాతగా పరశురాం దర్శకత్వంలో విజయ్ దేవరకొండ,, మృణాల్ జంటగా రూపొందుతున్న ఫ్యామిలీ స్టార్ సినిమా విడుదలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

సినిమాలో ఇంకా చిత్రీకరించాల్సిన సన్నివేశాలు ఉండడం, అమెరికా వీసా సమస్యలు ఎదురవడంతో ఈ చిత్రాన్ని ఫిబ్రవరి18న రిలీజ్ చేయాలని చూస్తూన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే లైగర్ దారుణమైన ఫ్లాప్‌తో నిరాశలో ఉన్న అభిమానులకు ఇప్పుడు సినిమా వాయిదా పడడం మింగుడు పడడం లేదు.

# సికింద్రాబాద్ నియోజకవర్గంలో గెలుపు ఎవరిది.?

(ఆర్ కె- ప్రశ్న న్యూస్ బ్యూరో)

- పద్మారావు గౌడ్ హ్యాట్రిక్ కోట్టేనా.?
- ఆర్థికంగా పద్మారావు గౌడ్ ను తట్టుకోలేకపోతున్న బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థులు
- బిజెపి అభ్యర్థికి సహకరించని నాయకులు, ఆశావాహులు
- కాంగ్రెస్ పార్టీ నాయకులను కాపాడుకోలేకపోతున్న ఎమ్మెల్యే అభ్యర్థి

ఎన్నికల సమయంలో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. ప్రజలు ఏ పార్టీకి మద్దతు తెలుపుతున్నారో అర్థం కాని పరిస్థితి నెలకొన్నది. 10 సంవత్సరాల పాలనలో కెసిఆర్ చేసింది శూన్యం అంటూ ప్రతిపక్షాలు దెప్పిపొడుస్తున్నాయి అదే కాకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని తన కుటుంబాన్ని అభివృద్ధి చేసుకున్నారని కుటుంబ పాలనలతో రాష్ట్ర మొత్తం అప్పుల దిబ్బగా మారిందని ఆరోపిస్తున్నారు. దీనితో రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ పై తీవ్ర వ్యతిరేకత పెరిగింది. 50 సీట్లు సాధించడం బీఆర్ఎస్ పార్టీకి కష్టంగా మారింది. ఇక సికింద్రాబాద్ నియోజకవర్గంలో ప్రధానంగా మూడు పార్టీల మధ్య పోటీ తీవ్రంగా ఉంది.

## ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ హ్యాట్రిక్ కొట్టేనా.?



సికింద్రాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ఈసారి ఎలాగైనా గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని ఆశపడుతున్నారు అయితే బీఆర్ఎస్ పార్టీ పై ఉన్న వ్యతిరేకత ఆయన గెలవడం కష్టంగానే మారింది. నియోజకవర్గంలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి చేయలేదన్న ఆరోపణలు ఉన్నాయి కేవలం ఎన్నికల సమయంలోనే ప్రజల సమస్యలు గుర్తుకు వస్తాయని తరువాత అసలు పట్టించుకోరన్న ఆరోపణలు ఉన్నాయి. ఇదే కాకుండా స్థానిక ప్రజలు సమస్యలను విన్నవించుకుందామంటే వారి పట్ల చులకనగా మాట్లాడతారని గతంలో అనేకమంది స్థానికులు మీడియా ముందు వెళ్లపుచ్చారు. కాలనీలలో బస్తీలలో రోడ్లు వేసిన దాఖలాలు లేవు సమస్యలను పట్టించుకున్న సందర్భాలు లేవన్న ఆరోపణలు ఉన్నాయి. 2014లో తన వెంట ఉన్న నాయకులు, కార్యకర్తలు ఇప్పుడు లేకపోవడం అంటే కార్యకర్తలని, నాయకులని పట్టించుకోరన్న విమర్శలు ఉన్నాయి. మొదటినుండి పద్మారావు గౌడ్ కు మీడియా అన్న రిపోర్టర్లు అన్న చాలా చులకన. మీరు రాస్తే నేను గెలుస్తానా.? లేకుంటే గెలవనా.? అంటూ అనేకసార్లు రిపోర్టర్లకు చురకలు పెట్టారు. ఇదే కాకుండా తన కొడుకులను డివిజన్ ఇన్చార్జిలుగా నియమించి సీనియర్లను అవమానించారని గతంలో కొంతమంది సీనియర్లు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే పద్మారావు గౌడ్ మాత్రం తన గెలుపు పై ధీమా వ్యక్తం చేస్తున్నారు డబ్బును కూడా నీళ్లలా కార్చుపెడుతున్నారని డమ్మీ నాయకులను కూడా ప్యాకేజీలతో కొంటున్నారని ప్రతిపక్ష నాయకుల ఆరోపిస్తున్నారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ నుండి కొంతమంది నాయకులను భారీ ప్యాకేజీ ఇచ్చి కొనుగోలు చేసినట్లు తీరా చూస్తే ఆ నాయకులకు ఒక్క ఓటు వేయించి శక్తి కూడా లేదని సొంత పార్టీ నాయకులే హేళన చేస్తున్నారు.

## నేను లోకల్ అంటున్న బిజెపి అభ్యర్థి మేకల సారంగపాణి..




బిజెపి పార్టీ నుండి ముగ్గురు ఎమ్మెల్యే రేసులో ఉన్న వారిని పక్కన పెట్టి మేకల సారంగాపాణికి బిజెపి అధిష్టానం టికెట్ ఇవ్వడం తో బరిలో ఉన్న ఇద్దరు నాయకులు పండేపల్లి సతీష్ గౌడ్, మాజీ మేయర్ బండా కార్తీక్ రెడ్డి స్తబ్దంగా ఉండిపోయారు. బిజెపి పార్టీ కోసం అభ్యర్థి గెలుపు కోసం వీళ్ళు ఎక్కడ ప్రచారం నిర్వహించకపోవడం విడ్డూరంగా మారింది. వీళ్ళకు పార్టీ ప్రయోజనాల కంటే సొంత ప్రయోజనాలు ముఖ్యం అన్నట్లుగా ఉందని పార్టీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే మేకల సారంగపాణి పద్మారావు గౌడ్ ను ఆర్థికంగా తట్టుకోవడం అంత సులభం కాదన్న చర్చ జరుగుతోంది. మేకల సారంగపాణి టిడిపిలో ఉన్నప్పుడు సికింద్రాబాద్ నియోజకవర్గ సమస్యలపై చాలా పోరాటం చేశారు ఒకింత చెప్పాలంటే పద్మారావు గౌడ్ ను ఎదిరించిన ఏకైక వ్యక్తిగా నియోజకవర్గంలో ఆయనే ముందున్నారు అది కూడా సమస్యల పైననే. అయితే బిజెపి పార్టీలో వచ్చినంక పార్టీ క్రమశిక్షణ అంటూ సమస్యలపై ఆశించిన స్థాయిలో పోరాటం చేయలేదు ఇదే కాకుండా స్థానికుడు కావడంతో నేను స్థానికుడిని పద్మారావు గౌడ్ నాన్ లోకల్ నన్ను గెలిపించండి మీ సమస్యలు తీరుస్తాను అంటూ ముందుకు వెళ్తున్నారు.

## స్పీడ్ పెంచని కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్



కాంగ్రెస్ పార్టీ నుండి ముగ్గురు బరిలో ఉన్న ఆదం సంతోష్ కుమార్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అనుచరుడు కావడంతో ఆయనకు టికెట్ కేటాయించారు. సికింద్రాబాద్ నియోజక వర్గంలో ఆదంకు మంచిపట్టున్న సమస్యలపై ఏనాడు పోరాటం చేసిన దాఖలాలు లేవు. గత పది సంవత్సరాల నుండి బీఆర్ఎస్ పార్టీని సికింద్రాబాద్ నియోజకవర్గ సమస్యలను ఏనాడు పెద్దగా పట్టించుకోలేదు. జిహెచ్ఎంసి ఎన్నికలలో ఐదుగురు కార్పొరేటర్ టికెట్లను తన అనుచరులకు ఇచ్చుకొని కనీసం డిపాజిట్ కూడా రాబట్టుకోలేక పూర్తిగా విఫలం చెందారు. అధికార పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మారావు గౌడ్ ఆర్థిక శక్తిని కూడా ఆదం తట్టుకోలేక పోతున్నారు. ఆర్థికంగా ఆదం సంతోష్ కుమార్ చాలా బలంగా ఉన్న ఖర్చులో మాత్రం పూర్తిగా వెనకాడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. గట్టిగా ప్రయత్నిస్తే గెలుపు తథ్యం కానీ ఈ లోకం డబ్బుకు దాసోహం అన్న సంగతి మర్చిపోయారు ఆదం సంతోష్ కుమార్. ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తుందని అందులో గెలవాలి తప్ప పద్మారావుని డీ అంటే ఢీ కొట్టే సమర్ధత లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సికింద్రాబాద్ స్థానిక నాయకుడు అయిన ప్రజలలో మాత్రం కలవలేకపోయారు.

## పద్మారావు గౌడ్ ను ఓడించడం సాధ్యమేనా.?

బిజెపి, కాంగ్రెస్ నాయకులు ఇద్దరు లోకల్ పద్మారావు గౌడ్ నాన్ లోకల్ అయిన ఆయనను ఓడించడం అంత తేలిక కాదు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా పదవులు అనుభవించిన పద్మారావు గౌడ్ ను ఆర్థికంగా కూడా తట్టుకోలేరు. కాంగ్రెస్, బిజెపి కార్యకర్తలు పద్మారావు గౌడ్ కు కోవార్టర్లుగా వ్యవహరిస్తుంటారు ఆయన ఇచ్చే తాయిలాలకు ఆశపడి సొంత పార్టీకే వ్యతిరేకంగా పనిచేస్తారు కొందరు గతంలో కూడా బండపల్లి సతీష్ గౌడ్ కు ఇదే జరిగింది. పోలింగ్ తేదీకి రెండు రోజుల ముందు పద్మారావు గౌడ్ పూర్తిగా చక్రం తిప్పడంలో ఆరితేరారు ఎవరిని ఎలా మంచిగా చేసుకోవాలో ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. సో సికింద్రాబాద్ నియోజకవర్గంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీల గెలుపు అంత ఈజీ కాదు.

# ప్రవీణ్‌ను అరెస్ట్ చేయొద్దు హైకోర్టు



**హైదరాబాద్ (ప్రజా ప్రశ్న):** బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను అరెస్ట్ చేయవద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కొంతమంది బీఆర్ఎస్ నాయకులపై దాడి చేశారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై కాగజ్ నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయింది. దీంతో ఆయన హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఉత్తర్వులు వెలువడే వరకు అరెస్ట్ చేయవద్దని హైకోర్టు ఆదేశించింది. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సిర్పూర్ కాగజ్ నగర్ నుంచి బీఎస్పీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విషయం తెలిసిందే.

# కేదార్‌నాథ్ ఆలయ తలుపులు మూత



**కేదార్‌నాథ్ (ప్రజా ప్రశ్న)** రుద్రప్రయాగ్ శీతాకాలాన్ని పురస్కరించుకుని కేదార్‌నాథ్ ఆలయ మహా ద్వారాన్ని భయ్యా దూజ్ సందర్భంగా బుధవారం మూసివేశారు. శీతాకాలమంతా ఈ ఆలయం మంచుతో కప్పబడి ఉంటుంది. కాగా, తెల్లవారుజామునే చలిలో వేలాది మంది భక్తులు ఆలయానికి చేరుకోగా, పూజారులు శివునికి పూజలు, ఇతర సంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించిన అనంత రం ఉదయం 8.30 గంటలకు మహాద్వారాలను మూసివేశారు. శీతాకాలమంతా ఈ ఆలయాన్ని మూ సివేసి ఉంచుతామని బద్రినాథ్-కేదార్‌నాథ్ ఆలయ కమిటీ చైర్మన్ అజేంద్ర అజయ్ తెలిపారు. ఆల య ద్వారాలు మూసివేసిన తర్వాత కేదార్‌నాథుని పంచముఖి డోలిని పూజారులు భుజంపై మోసు కుంటూ ఊరేగింపుగా తీసుకెళ్లి ఉఖీమఠ్‌లోని ఓంకారేశ్వర ఆలయంలో భద్రపరిచారు. ఈ శీతాకాలమంతా స్వామివారికి అక్కడే పూజలు నిర్వహిస్తారు. కాగా, ఈ సీజన్‌లో కేదార్‌నాథుడిని 19.5 లక్షల మంది భక్తులు దర్శించుకున్నట్టు ఆలయ కమిటీ చైర్మన్ తెలిపారు.

# వచ్చేది కాంగ్రెస్ సర్కారే మేం ఎవరికీ భయపడబోం : కేవీఆర్

- కెసిఆర్ అవినీతి అక్రమాలే బీఆర్ఎస్ పార్టీని ఓడిస్తాయి
- కేసీఆర్, కేటీఆర్ లకు కోమటిరెడ్డి సవాల్
- ఈసారి బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానాలు పూర్తిగా మాయం
- కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కేవీఆర్ ది పెద్ద పాత్ర
- ప్రజాసేవలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్టైలే వేరు
- నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థులకే గెలుపు అవకాశాలు

(వెంపటి విజయ్ కుమార్- ప్రశ్న న్యూస్)

రాజకీయాల్లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్, నల్గొండ అసెంబ్లీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్టైలే వేరు. సంచలన వ్యాఖ్యలతో ఎప్పుడూ జనాలకు దగ్గరానే ఉంటారు. అయితే ప్రస్తుతం రాజకీయ ప్రచారాలు చాలా వేడిగా కొనసాగుతున్నాయి.

### నల్గొండ జిల్లాలోని అన్ని స్థానాలు కాంగ్రెస్ పార్టీవే..

ఈ మేరకు నల్గొండలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తెచ్చేందుకు కోమటిరెడ్డి బ్రదర్స్, జిల్లాలోని ఇతర కీలక నేతలు జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వేముల వీరేశంతో కలిసి తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఈ మేరకు నల్గొండ జిల్లాలోని అన్ని స్థానాల్లో కాంగ్రెస్ పాగా వేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

### కాంగ్రెస్ పార్టీలో ఎవరైనా సీఎం కావొచ్చు..

మరోవైపు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో సీఎం పదవికి పోటీపడే రేంజ్ లో కోమటిరెడ్డి దూసుకెళ్తున్నారు. ఇటీవలే సీఎం పదవిపై స్పందించిన కేవీఆర్, కాంగ్రెస్ పార్టీలో ఎవరైనా సీఎం కావచ్చన్నారు. ఏదో ఒక రోజు తాను కూడా సీఎం అవుతానన్నారు. మోసపూరిత మాటలతో బీఆర్ఎస్ మరోసారి ఎన్నికల్లో గెలవాలని ప్రయత్నిస్తోందని, కేటీఆర్, హరీష్ రావు హెలి కాప్టర్ లో తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ పై అబద్ధాలు వల్లిస్తున్నారన్నారు.





### కాంగ్రెస్ 6 గ్యారెంటీలతో కేసీఆర్ కు భయం పట్టుకుంది..

ఎవరేం చేసినా వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఈ మేరకు కాంగ్రెస్ క్యాడర్ రెట్టించిన ఉత్సాహంతో పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ 6 గ్యారెంటీలతో సీఎం కేసీఆర్ నిద్రమానేశాడని, ఈ మేరకు ఆనకు భయం పట్టుకుందన్నారు. ఎన్నికలు రాగానే కేసీఆర్, కేటీఆర్ లకు కొత్త పథకాలు గుర్తుకు వస్తాయని చురకలు అంటించారు. ఎన్నికల్లో భారీగా ఖర్చు పెట్టేందుకు సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు కోట్ల రూపాయలు పంపిణీ చేశారని కోమటిరెడ్డి విమర్శించారు.

### నా ఇంట్లో కరెంట్ లేదు, చర్చకు సిద్ధం : కోమటిరెడ్డి

బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ కేసీఆర్, కేటీఆర్ ఇద్దరికీ నల్గొండ కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సవాల్ విసిరారు. ఎక్కడా 24 గంటల కరెంట్ లేదని, ఇప్పుడు కూడా తన ఇంట్లో పవర్ లేదన్నారు. ఈ మేరకు తనతో బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. కరెంట్ ఇస్తున్నట్లు నిరూపిస్తే తాను రాజీనామా చేస్తానని, ఒకవేళ నిరూపించకపోతే కేసీఆర్, కేటీఆర్ రాజీనామా చేయాలన్నారు. ఎన్నికల ప్రచార సభల్లో ఫేక్ మాటలు, అబద్ధాలను పదే పదే ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, తమ సర్కారు 24 గంటల నాణ్యమైన కరెంట్ ఇస్తుందన్నారు.

# దానం బేరం , బెదిరించి ఓట్లు దండుకుంటున్న నాగేందర్

- ఇప్పటికే ఖైరతాబాద్ నియోజకవర్గంలో తీవ్ర వ్యతిరేకత
- ఈసారి గెలుపు కష్టమే అంటున్న పార్టీ క్యాడర్
- మరోసారి గెలిపించబోమని ఓటర్ల నాడి



**ఖైరతాబాద్ (ప్రశ్న న్యూస్)** ఖైరతాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కార్ తుస్సు మనే అవకాశం ఉందని తెలుస్తోంది. దానం దురుసుతనం కారణంగా ఇప్పటికే పార్టీ క్యాడర్ క్రమంగా దానంకు దూరం అవుతుంది. ఇక ప్రజలను , ఓటర్లను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ప్రభుత్వ పథకాలు , అభివృద్ధి ఫలాలు రావాలంటే తనకే ఓటు వేయాలని , వేరే పార్టీలకు పని చేసే వారికి సంక్షేమం ఉండదు అని బెదిరిస్తున్నారు. కాంగ్రెస్, బీజీపీ పార్టీలకు పని చేసే వారి లిస్ట్ తయారీ చేసుకుంటున్నాం అన్నారు. దీంతో ఆయా లిస్టులో ఉన్న పేర్లకు రెండు పడక గదుల ఇల్లు , రేషన్ సహా ఇతర ప్రభుత్వ పథకాలు అందించబోమని దానం హుకుం జారీ చేస్తున్నారు. దానం పోకడ నచ్చని ప్రజలు , ఓటర్లు ఈసారి ఓట్లు వేయమని అంటున్నారు. అవసరమైతే కాంగ్రెస్, బీజీపీ లకే ఓట్లు వేస్తాం కానీ ఇలాంటి రౌడియిజం, గుండాయిజం ఖైరతాబాద్ సహించదని నియోజకవర్గం ఓటర్లు అంటుండటం గమనార్హం.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588